

14

## ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి

పాఠశాల, అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 22 మే 2025 | ■ 14 పేజీలు




8లో

# కురిసి.. కూలదోసి

## అకాల వర్షంతో తడిసిన ధాన్యం.. రైతుల్లో దైన్యం



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

- రైతులకు ఏడిపిస్తున్న వాన ■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గాలివాన బీభత్సం ■ అకాల వర్షం.. అన్నదాత ఆగమాగం
- రెండు, మూడు రోజులుగా ఈదురుగాలులు, వర్ష బీభత్సం ■ వేలాది ఎకరాల్లో వరి, మామిడి పంటలకు నష్టం
- కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో తడిసిన ధాన్యం ■ మార్కెట్ యార్డుల్లో వర్షం నీటిలోకొట్టుకుపోయిన వడ్లు
- కన్నీరు మున్నీరవుతున్న రైతులు ■ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్మల్ జిల్లాలో రైతుల రాస్తారోకో..

అకాలవాన అన్నదాతను ఏడిపిస్తోంది.. వరుణ దాడి తెలియక రైతాంగం లబోదిబోమంటున్నారు. వాతావరణ మార్పులతో ఉరుకులు.. పరుగులు పెడుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బుధవారం ఉదయం, సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీం జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉంది. నిర్మల్ జిల్లాలో గోదావరి పరివాహక మండలాల్లో గంటకుపైగా కురిసిన భారీ వర్షం రైతాంగాన్ని తీవ్రంగా నష్టానికి గురిచేసింది. రైతులు తాము ఆరుగాలం పండించిన పంటను జాతీయ రహదారులకు ఇరువైపులా, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టారు. ఉదయం వాతావరణం బాగానే ఉందని ఎక్కడ వారు అక్కడ సర్దుకున్నారు. సాయంత్రం అకాల వర్షం రావడంతో ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు పరుగులు తీశారు. ఆరుగాలం కష్టించి పండించిన రైతుకు కునుకు లేకుండా పోయింది. చేతికి వచ్చిన పంట అకాల వర్షంతో చేజారడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.



7

## చూస్కోండి.. రాస్కోండి

- డిగ్రీ పరీక్షల్లో జోరుగా మాస్ కాపీయింగ్...
- ఇచ్చోడ మండలంలో జోరుగా చూచిరాతలు
- ఎక్కడ చూసిన దర్శనమిస్తున్న చిట్టీలు..
- గతంలో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది కారుపై రాళ్ల దాడి
- ఇన్విజిలేటర్లు, పరీక్ష నిర్వాహకులపై అనుమానాలు
- హెల్పింగ్ ఫీజుల పేరిట విద్యార్థుల నుంచి వసూలు..
- ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యం

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో మాస్ కాపియింగ్ బట్టబయలైంది. డిగ్రీ పరీక్షలో జోరుగా సాగుతుంది మాస్ కాపియింగ్. యథేచ్ఛగా విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నా, చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు అబ్జర్వర్లు. కాలేజీ అవరణలో ఎక్కడ చూసిన జవాబు మైక్రో జిరాక్స్ చిట్టిలే దర్శనమిస్తున్నాయి. ఇచ్చోడలో పక్కా డీల్ చేసుకుని మరి మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నారు యాజమాన్యాలు. మా విద్యార్థులను మీరు చూసుకోండి, మీ విద్యార్థులను మేము చూసుకుంటామనే ఒప్పందంలో భాగమే ఇదంతా అనే చర్చ కూడా నడుస్తోంది. ఈ క్రమంలోనే అబ్జర్వర్లు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇంతజరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

-ఇచ్చోడ, ప్రభాత సమాచారం




4

### విద్యార్థులు ఉన్నత విద్యపై
# దృష్టి సారించాలి

- గిరిజన ఆశ్రమ, గురుకుల పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయాలి
- నేనూ నిత్య విద్యార్థినే.. చదువుతోనే ఈ స్థాయికి వచ్చా..
- ప్రభుత్వ గిరిజన సంస్థలలో టెన్త్, ఇంటర్, ఎంసెట్, జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఆదివాసీ గిరిజన విద్యార్థులు ప్రత్యేకతను కాపాడుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. టీచర్లు తమ సంస్కృతిని గిరిజన విద్యార్థులపై రుద్దవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని కొమురం భీం ఆదివాసీ భవన్‌లో ప్రభుత్వ గిరిజన సంస్థలలో టెన్త్, ఇంటర్, ఎంసెట్, జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్కతో కలిసి ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

### డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ 14లో
# తిరుపతి సస్పెన్షన్

- విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గాను..
- ఉత్తర్వులు జారీ చేసిన ఎఫ్‌డీపీటీ శాంతారామ్



14

## పోలీసుల పని తీరు భేష్

- మూడో స్థానంలో రామగుండం పోలీస్ కమిషనరేట్
- సిటిజన్ ఫిడ్ బ్యాక్ ఆధారంగా ఎంపిక
- రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్..
- అధికారులను అభినందించిన సీపీ కిషోర్ ఝా

## వైవిధ్యమే జీవం..!

- ప్రపంచీకరణతో వెంటాడుతున్న ముప్పు
- అడవుల జిల్లాలో అంతరించిపోతున్న పక్షిజాతులు
- అభివృద్ధి పేరిట విధ్వంసం ■ తరిగిపోతున్న పచ్చదనం
- నేడు అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం

ఈ సృష్టి ఒక నాటకరంగం.. సకల ప్రాణులూ ఆ జీవన్నాటకంలో ప్రాతధారులు. ఏనుగు మొదలు చీమ దాకా ప్రతిదీ కీలకమైందే ఏ ఒక్కటి లేకపోయినా వైవిధ్యం దెబ్బతింటుంది.. భూమిపై జీవాల మధ్య భేదాన్నే 'జీవవైవిధ్యం'అంటాం. మన జీవనశైలితో పర్యావరణ కాలుష్యంతో భూగోళం వేడెక్కిపోతుంది. దీంతో జీవవైవిధ్యం దెబ్బతింటోంది. ఎన్నో జీవజాతులు అంతరించిపోతున్నాయి. నేడు అంతర్జాతీయ 'జీవవైవిధ్య దినోత్సవం' సందర్భంగా ప్రత్యేక కథనం.

వివరాలు 7లో






- అకాలవాన అన్నదాతను ఏడిపిస్తోంది..
- నిర్మల్ జిల్లాలో గాలివాన బీభత్సం
- కల్లాల్లో తడిసిన ధాన్యం.. రైతు కళ్లలో నీళ్లు..!
- గాలివానకు కొట్టుకుపోయిన టార్పాలిన్లు
- తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన

**ఖానాపూర్, మే 21 (ప్రభాత సమాచారం)**

రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షానికి తడిసి పోవడంతో రైతన్నల కంటకన్నీరే మిగిలింది. ఒక పక్క అధికారులు కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని తూకం వేయటం వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేసినా కొనుగోలు కేంద్రాల్లో జాప్యం జరుగుతోంది. కొనుగోలు కేంద్రాల్లోకి వరి ధాన్యాన్ని తీసుకువచ్చి 15 రోజులు అయినా తూకం చేయటం లేదని రైతులు ఆవేదనకు గురవుతున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. సుర్జాపూర్, బాధనకుర్తి, మ స్కాపూర్, మేడంపల్లి, తర్లపాడ్, పాత ఎల్లాపూర్, ఖానాపూర్ పలు గ్రామాల్లో బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షా నికి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం తడిసిపో యా యి. తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ధాన్యం తూకం వేగవంతం చేయాలి..**

కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని తూకం వేయడం వేగవంతం చేయకుండా హమాలిల కొరత, లారీల కొరత చూపుతూ ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని తూకం వేయడంలో జాప్యం చేయకుండా అధికారులు స్పందించి కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చెరువును తలపించిన రోడ్లు...**

ఖానాపూర్‌లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంకాలం సుమారు గంట పైచిలుకు వర్షం కురిసింది. దీంతో వాతావరణం వేడి ఒక్కసారిగా చల్ల బ





డింది. భారీ వర్షంతో డ్రైనేజీలు, రోడ్లపై వర్షం నీరు చేరింది. రోడ్లు జలమయమై రాకపోకలకు అంతరాయం కలిగింది.

**ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి...**

**సారంగాపూర్ :** మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు. పలు గ్రామాలలో బుదవారం ఉదయం కురిసిన వర్షానికి వరి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే అకాల వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో, ధాన్యం మరింత తడిసిపోయి నాణ్యతను కోల్పోయే అవకాశం ఉందని, తద్వారా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని లారీల కొరత కూలీల కొరత లేకుండ చూసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. సరైన సమయంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతున్నారు.



**అకాల వర్షంతో.. అన్నదాతలకు వరిగోస..**

**మామడ :** మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యం తడిసిపోయింది. ధాన్యం కుప్పల కిందకు నీరు రాకుండా రైతులు నానా తంటాలు పడ్డారు. రైతులు ఆరుగాలాలు కష్టపడి పండించిన పంట అకాల వర్షానికి తడవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. సరైన సమయంలో లారీలు రాకపోవడంతో తూకం వేసిన ధాన్యపు బస్తాలు వర్షానికి తడిసిపోవడం, రోడ్డుకు ఇరువైపులా ధాన్యాన్ని పోసిన రైతులు టార్పలిన్ కప్పిన ఈదురు గాలుల బీభత్సవానికి గాల్లోకి లేచిపోయాయి. చేతికి వచ్చిన పంట ఇలా అకాల వర్షాలకు తడిసిపోవడంతో రైతులు దిగులుచెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.






## 'అనర్హులకు షెటర్స్ కేటాయింపు'

**బెల్లంపల్లి, మే 21 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్‌లో అనర్హులకు కేటాయించడంపై ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పందించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బత్తుల సుదర్శన్ డిమాండ్ చేశారు. బుధవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. షాపింగ్ షెటర్లను అధికారులు అనర్హులకు కేటాయించడం అన్యాయమన్నారు. మార్కెట్‌లో కూరగాయల వ్యాపారం చేయని వారికి మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ లో షాపింగ్ షెటర్స్ కేటాయించారని ఆరోపించారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత సోదరి సౌజన్య, మాజీ కౌన్సిలర్‌లు సురేష్ భార్య మౌనిక, రాములు నాయక్ కొడుకు శివరామ్ నాయక్, బంధువు అజ్మీర దేవీబాయి, మహిళా కాంగ్రెస్ నేత పోచంపల్లి యశోదలకు షేటర్స్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఎంతో మంది అర్హులైన వారు ఉన్నప్పటికీ వారినీ కాదని రాజకీయ పలుకుబడి గల వారికి కూరగాయల వ్యాపారం చేయని వారికి ఎలా షాపులు కేటాయించారో ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. షాపింగ్ షెటర్స్ కేటాయింపులో లక్షల రూపాయలు చేతులుమారాయని అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఈ విషయంలో వెంటనే స్పంచించి అనర్హులకు కేటాయించిన షాపింగ్ షెటర్‌ల నుంచి వారి పేర్లు తొలగించాన్నారు. షెటర్ల కేటాయింపులో జరిగిన తప్పులను సవరించకపోతే బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరవదిక ఆందోళనలు చేపడతామన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, బీఆర్ యూత్ టౌన్ ప్రెసిడెంట్ అరుణ్ పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ప్రగతికి రథసారథి





### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మే 21 (ప్రభాత సమాచారం)**

పాఠశాల ప్రగతికి ప్రధానోపాధ్యాయులు రథసారధి వంటి వారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 2వ విడత వేసవి శిక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ మార్పులో విద్యావ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రధానోపాధ్యాయులు రథసారథి వంటివారన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేలా ఉపాధ్యాయులను సమన్వయం చేస్తారని, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా తీర్చిదిద్దుతారన్నారు. ఈ నెల 20 నుండి 24వ తేదీ వరకు ఉపాధ్యాయులకు 2వ విడత వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని, ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థులను తీర్చిదిద్ది దేశానికి మంచి పౌరులను అందించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు సమాజంతో సత్సంబంధాలు కలిగి, విద్యార్థులకు విలువలు అందించి ఆచరించడం నేర్పిస్తారని, సమాజానికి దిక్సూచిగా వ్యవహరించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో అమలయ్యే అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో అందించే అంశాలను పాఠశాలలలో అమలు చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యారంగంపై మరింత పర్యవేక్షణ పెరుగుతుందని, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించబడతాయని, వాటిని విజయవంతం చేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనన్నారు. కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ఇంచార్జ్ సమన్వయకర్త సత్యనారాయణమూర్తి, రిసోర్స్ పర్సన్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ పాఠశాల, టిఎస్ఆర్ఎస్. ప్రిన్సిపాళ్ళు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, యుఆర్ఎస్. ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాన్సన్ నాయక్‌పై కేసు పెట్టడం సిగ్గు చేటు

**సిరికొండ, మే 21 (ప్రభాత సమాచారం)**

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైనా.. అధైర్యపడకుండా ఖానాపూర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ జాన్సన్ నాయక్‌పై కేసు పెట్టడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్ పార్టీ సిరికొండ మండల నాయకులు పెంటన్న, విజయ్ కుమార్, సునీల్, చిన్నరాజన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తక్కువ కాలంలోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. ఇలా ప్రజలను తనవంతుగా ఆదుకుంటున్న పార్టీ నేతపై కాంగ్రెస్ నాయ కులు ఓర్వలేక పోలీసులను అడ్డం పెట్టుకొని కేసులు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. గత అసెంబ్లీ




ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటనపై ఇప్పుడు జాన్సన్ నాయక్‌పై తప్పుడు కేసు పెట్టారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్తేమీ కాదని, అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్, లస్మన్న, రాజు, గంగన్న, రాజేష్, సంతోష్ కుమార్, ప్రభాకర్ పటేల్, మహమూద్, తదితరులు ఉన్నారు.

## పుష్కరాలలో ఎస్పీ పుణ్యస్నానం

**ఆసిఫాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**

కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో బుధవారం ఎస్పీ డివి శ్రీనివాస రావు కుటుంబ సమేతంగా పుణ్యస్నానం ఆచరించారు. అనంతరం కాళేశ్వర, ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎస్పీనీ సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాసరావును సన్మానించారు.







# గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

## వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మే 21 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈనెల 25వ తేదీన జరగనున్న గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి జిల్లా విద్యా, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, విద్యుత్, సమాచార శాఖల అధికారులు, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ శివాజీ, మండల తహసిల్దార్ రఫతుల్లా లతో కలిసి గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించే గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీన జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9.30 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటలకు గేటు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు అనుమతించడం జరగదని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రశ్నపత్రాల భద్రత కొరకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం తహసిల్దార్ తో పాటు భద్రత సిబ్బందితో ప్రశ్నాపత్రాలను తరలించడం జరుగుతుందని, పరీక్ష ముగిసిన తర్వాత పూర్తి భద్రత మధ్య జవాబు పత్రాలను తరలించడం జరుగుతుందని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అగ్నిమాపక శాఖ అధికారి రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. రమ్యశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు చేసిన ధాన్యాన్ని

# వెంటనే తరలించాలి

### నిర్మల్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్, మే 21 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం కుంటాల మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారి ధాన్యం జొన్నల కొనుగోలు కేంద్రాలపై ఆరా తీశారు. వాతావరణ పరిస్థితులు మారడం వల్ల వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు పంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. నిబంధన ప్రకారం ఉన్న ధాన్యమును వెంటనే కొనుగోలు చేయాలని ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లారీల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొనుగోలు కేంద్రాలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా నిర్వాహకులు చర్యలు చేపట్టాలని ఎక్కడైనా ఇబ్బంది ఉంటే రైతులు అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా కొనుగోల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసినందుకు చర్యలు చేపట్టాలన్నారు.

# పుష్కర స్నానమాచరించిన ఎమ్మెల్యే వినోద్



**బెల్లంపల్లి, మే 21 (ప్రభాత సమాచారం)**

భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి పుష్కర మహోత్సవ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ పాల్గొని గోదావరి, ప్రాణహిత నదుల అంతర్వాహిని సరస్వతీ నదిలో పుణ్య స్నానాలు ఆచరించి సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరంలో సరస్వతీ పుష్కర ఏర్పాట్లు చాలా బాగున్నాయన్నారు. పుష్కర స్నానంతో సకల సౌభాగ్యాలు కలుగుతాయన్నారు. సరస్వతీ పుష్కర స్నానం ఆచరించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని వినోద్ అన్నారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు నియోజకవర్గ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భూసమస్యల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మే 21 (ప్రభాత సమాచారం)**

రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూసమస్యల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగియడంతో బుధవారం కలెక్టర్ కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని 16 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా మొత్తం 667 భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిస్సింగ్ సర్వే నంబర్లు, సాధా బైదామా, పేరు, చిరునామా మార్పులు, తప్పుల సవరణలు, మ్యూటేషన్ వంటి సమస్యలు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులపై అధికారులు వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి, ఇరు పక్షాల సమక్షంలో పారదర్శక విచారణ జరిపి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజల భూములకు సంబం



ధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రేపటి నుంచే చర్యలు చేపట్టాలని, దరఖాస్తుదారులను ఇయరింగ్‌కు పిలిపించి, రోజువారీగా పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, ప్రవీణ్ కుమార్, ఏజాజ్ అహ్మద్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**బెల్లంపల్లి, మే 21 (ప్రభాత సమాచారం)**

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## 22నభాగ్యరెడ్డి వర్మ జయంతి

# వేడుకలను నిర్వహించాలి

**మంచిర్యాల, మే 21 (ప్రభాత సమాచారం)**

22వ తేదీన ఉదయం 9.30 గంటలకు నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు, సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# దళితరత్న అవార్డు గ్రహీతకు సన్మానం

**నార్నూర్, మే 21 (ప్రభాత సమాచారం)**

సమాజ సేవలను గుర్తించి యువ నాయకుడు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్రల మహేందర్‌కు దళితరత్న అవార్డు లభించిన సందర్భంగా ఆయనను బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాథోడ్ గంగాసింగ్ శాలువతో సత్కరించారు. ప్రజాసేవలో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో సాయి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కుమ్ర మోతిరాం ఉన్నారు.



# గ్రామాల్లో జోరుగా నకిలీ పత్తివిత్తనాల దందా

## రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న

**ఇచ్చోడ, మే 21 (ప్రభాత సమాచారం)**

రైతుల అమాయకత్వాన్ని నకిలీ పత్తి విత్తనాల ముఠా తమకు అనుకూలంగా మలుచుకుంటుందని, ప్రభుత్వం నిషేధించిన గ్లైసిల్ విత్తనాలను గ్రామాల్లో రైతులకు ఏజెంట్ల ద్వారా అంటగడుతున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న ఆరోపించారు. ఇప్పటికే మార్కెట్‌లో కొంతమంది వ్యాపారులు రైతుల వద్దనే నేరుగా వెళ్లి విత్తనాలకు విక్రయిస్తున్నారన్నారు. బుధవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. సంక్షోభంతో కూడుకున్న వ్యవసాయరంగాన్ని, రైతులు తమ శ్రమతో కూడుకున్న పనిని ఎంతో సంతోషంగా తమ భూమిలో నాణ్యమైన విత్తనం వేసుకొని అతి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయ వనరులు వచ్చే విధంగా ప్రయత్నంచేస్తున్న సందర్భంలో రైతులను ఆసరాగా చేసుకొని నకిలీ పత్తి విత్తనాలను అంటగట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. నార్నూర్, బేలా, భీంపూర్, ఇచ్చోడ, బాజార్‌హత్నూర్, సిరికొండ, మండల కేంద్రాల్లో విచ్చలవిడిగా నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిసిందన్నారు.



విత్తనాలను కొనుగోలు చేసే ముందు రైతులు పరిశీలించి కొనుగోలు చేయాలని, అదే విధంగా విత్తనాలు కొన్న వారి వద్ద నుంచి తప్పకుండా రశీదు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై సంబంధిత వ్యవసాయశాఖ, విజిలెన్స్, పోలీసు శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరుల సమావేశంలో బాలాజీ, మోహన్ రెడ్డి, శంకర్, నాగోరావ్, అడేల్లు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత విద్యా వైపు దృష్టి సారించాలి

- ఆశ్రమ,గురుకుల పాఠశాలలను అప్గ్రేడ్ చేయాలి
- రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క గారితో కలసి ట్రైబల్ వెల్ఫేర్ అకాడమిక్ సక్సెస్ మీట్‌లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్











**ఉట్నూర్, మే 21 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని కొమరం భీం ఆదివాసి భవనంలో బంజారాహిల్స్ లో నిర్వహించిన అకాడమిక్ సక్సెస్ మీట్ లో మంత్రి సీతక్క గారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని లక్ష్య సాధన కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోని విద్య వ్యవస్థను బలోపేతం కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను అప్గ్రేడ్ చేయాలని కోరారు. విద్యార్థులు పట్టుదలతో చదవాలని, చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అధికారులు పాఠశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గకుండా చూడాలని సూచించారు. హైదరాబాద్ కేంద్రంగా సక్సెస్ మీట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం మంత్రి తో కలసి ఇటీవల 10వ,ఇంటర్, ఎంసెట్, జేఈఈ మెయిన్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జిసిసి చైర్మన్ తిరుపతి, ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శి ఏ. శరత్ కుమార్, ఉన్నత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.













## రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**జైనూర్, మే 21 (ప్రభాత సమాచారం)**

భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం జైనూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు షైక్ అబ్దుల్ ముకీద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంద్రా శేకు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పెందోర్ ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ వసిమ్, హైమద్ ఖాన్ దౌలాత్ గారు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భుజంగరావు ,మైనార్టీ మండల టౌన్ అధ్యక్షులు షైక్ ఇస్లాం, ఆత్రం యాదవ్ రావు, గోపీచంద్, అడా అమృత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**జన్నారం, మే 21 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం వైన్డింగ్ యూనియన్ కార్యవర్గాన్ని బుధవారం ఆ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చారి, అధ్యక్షుడిగా శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా ఇంతియాజ్, బోర్లాకుంట గంగన్న ప్రధాన కార్యదర్శిగా నాగరాజ్, కార్యదర్శిగా పవన్, సలహాదరులుగా నరేష్, హరికృష్ణ, మల్లేష్, ప్రసాద్ ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు అందరూ కలిసి జన్నారంలో ఎన్నో సంవత్సరాలుగా రైతులకు సేవలందిస్తున్న నూతనంగా ఎన్నుకున్న గౌరవ అధ్యక్షులు చారిని ఘనంగా సన్మానించారు.

## వ్యవసాయ క్షేత్రంలో డీఆర్డీవో జన్మదిన వేడుకలు

**ముథోల్, మే 21 (ప్రభాత సమాచారం)**



ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో సమీకృత వ్యవసాయ క్షేత్రంలో బుధవారం నిర్మల్ డీఆర్డీవో విజయలక్ష్మి జన్మదిన వేడుకలను ఐకెపి, ఉపాధిహామీ సిబ్బంది నిర్వహించారు. సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించడానికి రానున్నటంతో డిఆర్డిఓ విజయలక్ష్మి వ్యవసాయ క్షేత్రానికి ముందుగా వచ్చారు. దీంతో డిఆర్డి ఓకు జన్మదిన శుభాకాంక్షలను ఐకెపి, ఉపాధి హామీ సిబ్బంది తెలిపారు. ఈసందర్భంగా ప్రతి ఒక్కరు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన అనంతరం డిఆర్డిఓకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివకుమార్, ఎపిఓ శిరి షా రెడ్డి, ఏపీఎం గురుచరణ్, ఐకెపి, ఉపాధి ఉపాధి సిబ్బంది , మహిళా సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి




**లక్షెట్టిపేట, మే 21 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సిఐటీయు వ్యకస సంఘాల ఆధ్వర్యంలో జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని 'సన్నాహక సదస్సు' శోభ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ... కేంద్రంలో మూడోవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కొడ్స్ ముందుకు తెచ్చిందన్నారు. సామజిక సంక్షేమనికి కోతలు పెట్టి సామాన్యులపై భారలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రాయితీలు ప్రకటించి ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోక ఈ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణరహితంగా అమలు చేస్తుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టెందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, జులై 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించారు. కావున కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం కార్మికులు, రైతులు, ప్రజలు అందరు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజా సంఘులు పిలిపునిచ్చాయి. ఈ సదస్సులో ఎల్లయ్య, సునీత, పోశం, పోసవ్వ, రాణి, కవిత, మానస, పద్మ, అపర్ణ, హైమావతి, రమేష్, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.





## గురుకుల ప్రవేశాల్లో పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

**ముథోల్, మే 21 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ గురుకుల విద్యాలయ జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్షల్లో మండలంలోని అష్ట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు మండల విద్యాధికారి రమణారెడ్డి తెలిపారు. ఈనెల 10వ తేదీన నిర్వహించిన తెలంగాణ గురుకుల విద్యాలయ కళాశాల ప్రవేశ పరీక్షల్లో కొంతం సిద్ధు, రక్షిత్ అనే విద్యార్థులు ప్రతిభను కనబరిచి సీట్లను సాధించారు. దీంతో అష్ట ఉన్నత పాఠశాల నుండి గురుకుల ప్రవేశలకు సీటు సాధించడంతో మండల వి ద్యాధికారితో పాటు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు అభినందించారు.

## దేవరకోట ఆలయంలో పూజలు

**నిర్మల్, మే 21 (ప్రభాత సమాచారం)**

దేవి అహల్యా బాయి హోల్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్మల్ పట్టణంలోని దేవరకోట ఆలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ ఆలయాలను పరిరక్షించిన దేవి అహల్యా బాయి హోల్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. జిల్లా కన్వీనర్ అలివేలు మంగ, బీజేపీ నిర్మల్ పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సూచించారు.



# ఉపాధి హామీ పనుల్లో నాణ్యత పెంచాలి



- పని ప్రాంతానికి బైక్‌పై వెళ్లిన కలెక్టర్ రాజర్షి షా
- రికార్డుల పరిశీలన.. కూలీలతో సంభాషణ

**ఆదిలాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**
అదిలాబాద్ రూరల్‌లో కలెక్టర్ రాజర్షి షా సుడిగాలి పర్యటన చేశారు. మారుమూల చిట్యాల్ బోరీ గ్రామంలో జరుగుతున్న ఉపా ధి హామీ పనులను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫారెస్టులో జరుగుతున్న ఉపాధి హామీ పనుల ప్రాంతానికి 2 కిలోమీటర్ల వరకు కలెక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్లి పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా చేపడుతున్న సీసీటీ, పెబల్ బండింగ్, నర్సరీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి పనులు జరుగుతున్న తీరుపై ఆరా తీసి, రికార్డులను పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం నేపథ్యంలో కూలీలకు ఎండ నుండి రక్షణ కల్పించేందు ఏర్పాట్లు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. కచికంటి గ్రామంలోని ఇంట్లో వ్యక్తిగత ఇంకుడు గుంత నిర్మాణ పనులు, అంగన్వాడి కేంద్రంలో టాయిలెట్స్ నిర్మాణ పనులను తనిఖీ చేశా రు. ఉపాధి హామీ పనుల నాణ్యతను మెరుగుపరచాలని అన్నారు. పనులు సక్రమంగా జరగడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం తగ్గుతుందని, ప్రజల జీవనోపాధి మెరుగుపడు తుందన్నారు. నర్సరీలో నాటిన మొక్కలకు ఉదయం, సాయంత్రం నీళ్లు పోసి, మొక్కలను బతికించాలని సూ చించారు. ఈ ఏడాది సాధ్యమైనంతా తొందర గా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ఇవి ఇంటి పైకప్పు మీద పడే వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేలా చేస్తాయని, ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరుగడం తోపాటు బోర్లు ఎండిపోకుండా ఉంటాయని, వర్షపు నీరు వృథా కాకుండా ఉంటుందన్నారు. కలెక్టర్ వెంట డిఆర్డీఓ రవీందర్, ఎంపిడిఓ నాగేశ్వర్ రావు, సిబ్బంది ఉన్నారు.





## ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడితే చర్యలు

**నిర్మల్, మే 21 (ప్రభాత సమాచారం)**
ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం కుంటాల మండల కేంద్రంలో కుంటాల వెంకుర్ అంబకంటి గ్రామాలకు చెందిన రైతులు తాము ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలింపులు ఆలస్యం చేస్తున్నారని నిబంధనలు పాటించడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అక్కడే ఉన్న అధికారులను పిలిపించి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కోమల్ రెడ్డి అధికారులు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**నిర్మల్, మే 21 (ప్రభాత సమాచారం)**
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్ను పట్టణ అధ్యక్షుడు, జునైద్ మెమన్ నిర్మల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమాభిమా రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వెంబడి రాజేశ్వర్, దేవలకోట చైర్మన్ శ్రీనివాస్, సాయిబాబా ఆలయ చైర్మన్ భూరాజ్, పోశెట్టి, అరవింద్, శేఖర్ పాల్గొన్నారు.



# బాసర ఆలయ పూజారిని బైండోవర్ చేయడం అన్యాయం

### రాష్ట్ర బ్రాహ్మణ సంఘం - ఏఎస్పీకి ఫిర్యాదు చేసిన నాయకులు

**ముథోల్, మే 21 (ప్రభాత సమాచారం)**
బాసర ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్ పూజారి పై దాడి ఘటనలో ఆ పూజారిని ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేయడం అన్యాయమని రాష్ట్ర బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు అన్నారు. బాసర ఆలయ ప్రధాన అర్చకుడిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలని కోరుతూ బాసర పోలీస్ స్టేషన్లో ఏఎస్పీ అవినాష్ కుమార్, సీఐ మల్లేష్, ఎస్ఐ శ్రావణిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పూజారిపై దాడి చేసిన రామారావుపై చర్యలు తీసుకోకుండా, రామారావు ఫిర్యాదుపై పూజారిపై కేసు నమోదు చేసి ఇరువురిని బైండోవర్ చేయడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. కులం పేరుతో దుర్భాషలాడిన రామారావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సంజీవ్ పూజారికి ప్రాణహాని ఉందని, పూజారికి రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీ దర్భణం వెంకటరమణ శర్మ, టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మోత్కూరి రాము, పవన్, గాయత్రి, నగేష్, విరాట్ బోరబట్ల, ప్రవీణ్, కేదార్, రామకృష్ణ, బ్రాహ్మణ సంఘ నేతలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి



**చెన్నూర్, మే 21 (ప్రభాత సమాచారం)**
కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 345 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో రూ. 500 బోనస్ ఇస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం నీడ, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచామని, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు సమకూర్చామన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వారికి కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో చేపట్టిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను మండల తహసీల్దార్ మల్లికార్జున్‌తో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనులను నాణ్యతతో చే పట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు

**నిర్మల్, మే 21 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో టీజీ ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు మరెన్నో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఇన్చార్జ్ రీజినల్ మేనేజర్ ప్రణీత్ అన్నారు. బుధవారం నిర్మల్ డిపోను సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. నిర్మల్ డిపో మేనేజర్ పండరి ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆదాయ వ్యయంల గురించి ఆరా తీశారు. కండక్టర్, డ్రైవర్ల పనితీరును పరిశీలించారు. పలు ఫైళ్లను తనిఖీ చేశారు. పెళ్లిళ్లకు శుభాకార్యలు ఎక్కువ ఉండడం వల్ల బస్సులు ప్రయాణికులకు అనుగుణంగా సమయ పాలనతో నడపాలని సూచించారు. పెళ్లిళ్లకు శుభాకార్యాలకు అద్దెప్రాతిపతిక బస్సులు ఇవ్వాలని సూచించారు. ఇప్పటి వరకు ఆదిలాబాద్ రీజియన్‌లోనే మొదటి స్థానములో ఈ డిపో ఉంది. ఇకముందు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డిపోమేనేజర్ కే పండరి, అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్ ఉద్యోగులు పాల్గొన్నారు

## శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు

**నిర్మల్, మే 21 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించుటకు రాష్ట్ర పరిశీలకులు రామకృష్ణ బుధవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలో శిక్షణ కార్యక్రమం జరుగుచున్న తీరును అభినందిస్తూ, విద్యార్థులలో అభ్యసన ఫలితాలు సాధించుటకు ఉపాధ్యాయుల కృషి చేయాలని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చక్కగా వినియోగించుకొని జీవశాస్త్ర బోధనలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ వృత్తి పరమైన సామర్థ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా జీవశాస్త్ర ఫోరం తరుపున రాష్ట్ర పరిశీలకులు రామకృష్ణని సన్మానించారు. జిల్లా జీవ శాస్త్ర ఫోరం అధ్యక్షులు సత్తెన్న, ప్రధాన కార్యదర్శి శ్రీమతి సుష్మారాణి, గౌరవ అధ్యక్షులు మోహన్, రిసోర్స్ పర్సన్స్ గంగా సురేష్ పాల్గొన్నారు.



# వై జంక్షన్ వద్ద టోల్‌గేట్ ఎత్తివేయాలి బీజేపీ నాయకుల ధర్నా

**చెన్నూర్, మే 21 (ప్రభాత సమాచారం)**
కిష్టంపేట వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన టోల్‌గేట్‌ను తక్షణమే ఎత్తివేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగు నూరి వెంకటేశ్వర్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం వై జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రీన్ టాక్స్‌పేరుతో చెన్నూరు ప్రాంత ప్రజలను ఫారెస్టు అధికారులు దోపిడికి గురి చేస్తున్నారన్నారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో దట్టమైన అడవుల్లో సైతం ఈటాక్స్ వసూలు చేయడం లేదని, కుం దేలు సైతం కానరాని చెన్నూరు ఫారెస్టులో టాక్స్ వసూలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు జరు గుతున్న సమయంలో భక్తుల నుంచి టోల్ వసూలు చేయడం శోచనీయ మన్నారు. పుష్కరాలు ముగిసేంత వరకు టోల్ వసూలు చేయవద్దని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బత్తుల సమ్మయ్య, వెంకటేశ్వర్, రాజశేఖర్‌గౌడ్, తుమ్మ శ్రీపాల్, పెద్దింటి పున్నంచంద్, జాడి తిరుపతి, కొండపాక చారి, వెంకటనర్సయ్య, శ్రీనివాస్, శివకృష్ణ, బాబు, వెంకటేష్, రాజేష్, మాణిక్‌రావు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### వివిధ శాఖల అధికారులతో సమక్షా సమావేశంలో కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, మిషన్ భగీరథ, గృహ నిర్మాణ, గిరిజన సంక్షేమ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో ప్రభుత్వ అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు చేపట్టిన పనులలో పూర్తి అయిన వాటికి నిధుల విడుదల కోసం సంబంధిత ఇంజనీర్లు ఎం. బి. లు సమర్పించాలని, పాఠశాలలలో మౌలిక వసతులు త్రాగునీరు, భవన మరమ్మత్తులు, ప్రహరీ గోడల నిర్మాణం, మూత్రశాలలు, వంటశాలల నిర్మాణం, పెయింటింగ్ పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేయాలని తెలిపారు. స్థానిక సంస్థలు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గల ప్రతి పాఠశాలకు త్రాగునీరు అందించాలని, మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల పథకం క్రింద పూర్తి చేసిన పాఠశాల భవనాల పెయింటింగ్ పనులు పూర్తిచేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతులతో పాటు విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, మూత్రశాలల నిర్మాణాలు చేపట్టాలని, పనులు పూర్తి చేసిన వాటికి నివేదిక సమర్పించాలని తెలిపారు. రూర్బన్ పథకంలో భాగంగా సెంట్రల్ లైబ్రరీ మిగులు పనులు, అంగన్వాడి భవనాల పనులు, గ్రీనరీ, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులు త్వర గా పూర్తిచేయాలని తెలిపారు. త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధుల ను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చేతిపంపులు, బోరు బావి మరమ్మ త్తులు, పరికరాల కొనుగోలు, టాంకర్ల ద్వా రా నీటి సరఫరా పనుల కోసం ఖర్చు చేయాలని, జిల్లాలోని ప్రతి ప్రాంతానికి త్రాగునీటిని అందించాలని, ఎస్.డి.ఎఫ్. నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన పిసి రోడ్డు పనులలో అసంపూర్తిగా ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయా లని తెలిపారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నమూనా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, పైలట్ గ్రామాలలో మంజూరైన ఇండ్లను లబ్ధిదారులు త్వరగా ఆ ఆర్ మెంట్ పనులు ప్రారంభించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. హై లెవెల్ వంతెనలలో భాగంగా అప్రోచ్ రోడ్ కొరకు చేపట్టి భూసేకరణలో భూములు కోల్పోయిన బాధితులకు రోడ్లు భవనాల శాఖ అధికారులు నష్టపరిహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈ ఈ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, హౌసింగ్ డి ఈ వేణుగోపాల్, విద్యాశాఖ, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు, మిషన్ భగీరథ, గిరిజన సంక్షేమ, గృహ నిర్మాణ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఆదివాసీ విద్యార్థులకు

# మంత్రి అభినందనలు

**ఆసిఫాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**
ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన స్థానిక పిటిజి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బుధవారం హైదరాబాద్‌లో మంత్రి సీతక్క, గురుకులాల కార్యదర్శి సీతా లక్ష్మీ, కమిషనర్ శరత్‌ల చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. గురుకులం ప్రిన్సిపల్ కారం భద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని పిటిజి పాఠశాల నుండి విష్ణువర్ధన్, హరవింద్‌లు పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్న నేపథ్యంలో గురుకులం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన సక్సెస్ మీట్ లో మంత్రి ,కార్యదర్శి, కమిషనర్‌లు విద్యార్థులను శాలువాతో సత్కరించి ప్రశంశాపత్రాలు అందజేశారన్నారు. విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్స్ సుజాత, కృష్ణచారి అభినందించారు.

# గుంతలు పూడ్చాలని రాస్తారోకో



**ఆసిఫాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రం నుండి ఆదిలాబాద్ క్రాస్ రోడ్ వరకు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పుడ్చాలని మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దినకర్ మాట్లాడుతూ రహదారిపై పెద్ద పెద్ద గుంతలుఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గుంతల్లో మురికి నీరు చేరి కాలినడకన వెళుతున్న ప్రజలపై మురుగునీరు పడుతుంద న్నారు. రోడ్డు గుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రయాణం చేస్తున్నప్పటికీ గుంతలు కనపడలేదా అని ప్రశ్నిం చారు. రాస్తారోకో చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న సీఐ రవీందర్, ఎస్సై ప్రశాంత్ అక్కడికి చేరుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమింపజేశారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్ నార్ రమేష్, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజేందర్, టీకానంద్, మాల శ్రీ నాయకులు కార్తీక్, తిరుపతి, నిఖిల్,శ్రావణి పాల్గొన్నారు.

# బ్యాంకర్లు రుణ లక్ష్యాలను సాధించాలి



**ఆసిఫాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**
బ్యాంకర్లు తమకు నిర్దేశించిన వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, నాబార్డ్ మేనేజర్ వీరభద్రుడులతో కలిసి బ్యాంకర్లు, అధికారులతో నిర్వహించిన 4వ వార్షిక జిల్లాస్థాయి సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు తమకు నిర్దేశించిన ప్రకారం వార్షిక రుణలక్ష్యాలను సాధించాలన్నారు. వెనుకబడిన జిల్లాలో భాగం గా ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పొదుపు చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీ ణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్లు, బ్యాంకుల మేనేజర్లు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సజీవన్, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సం క్షేమ అధికారి నదీమ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.



### వ్యాధి నిరోధక టీకాలు

# వేయించుకోవాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం

**ఆసిఫాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఈ నెల 28వ తేదీ వరకు ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సీతారాం అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ మండలం అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంకుశాపూర్ ఉపకేంద్రంలో ఏర్పాటుచేసిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నోడల్ అధికారి సంపత్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. జిల్లాలో చేపట్టిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, టీకా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉప పారామెడికల్ అధికారి శ్యాంలాల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టొద్దు

**ముథోల్, మే 21 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఎవరు ఇబ్బంది పెట్టిన శాఖపరమైన చర్యలు ఉం టాయని బైంసా ఆర్డీఓ ఇన్చార్జ్ డిఎస్ఓ కోమల్ రెడ్డి అన్నారు. బుధవారం కుంటల మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోల నిర్వహణపై అధికారులు రైతులతో మాట్లాడారు. జొన్నల కొనుగోలు అక్రమాలకు పాల్పడుతున్నారని మహారాష్ట్ర జొన్నలకు కొందరు ఇక్కడికి తీసుకువచ్చి బినామీ పేరుతో విక్రయిస్తున్నారని రైతులు అధికారికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేస్తామని అక్రమాలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



# దర్యాప్తును పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలి

### ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్





**ఉట్నూర్, మే 21 (ప్రభాత సమాచారం)**
వివిధ చిన్న చిన్న కారణాలతో పెండింగ్ లో ఉన్న కేసులపై దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ డివిజనల్ పరిధిలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తి చేసి బాధితులకు సరైన సమయంలో న్యాయం చేకూర్చే విధంగా ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, డివిజన్‌లో ప్రత్యేక కార్యచరణలో భాగంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారంలో అవలంబించే దిశగా మొదటి అడుగుగా ఉట్నూర్ సబ్ డివిజనల్ పరిధిలో ఉన్న మూడు సర్కిల్ ఆఫీసులు, 8 పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల లోని దాదాపు 200 కేసులను పరిష్కరించే దిశగా ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులలో ఎంవిఐ రిపోర్టులు, పిఎంవి రిపోర్టులు, అగ్రికల్చర్ కార్యాలయం ఉన్న రిపోర్టులు, వెటర్నరీ కార్యాలయంలో ఉన్న రిపోర్టులను సాధ్యమైనంత త్వరగా తీసుకొని దర్యాప్తు పూర్తిచేసి పెండింగ్ కేసులు పూర్తి చేయాలని సూచించారు. బాధితులు కేసులను దర్యాప్తు పూర్తి చేసి నేరస్తులకు శిక్షలు పడిన ప్పుడు సరైన న్యాయం చేకూరుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్‌లో ఉన్న ఒక్కొక్క కేసు వివరాలను క్షుణ్ణంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ అధికారికి ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా దర్యాప్తును పూర్తి చేయాలని ఆదేశాలను జారీ చేశారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలో సిఐలు మొగిలి, రహీం పాషా, సబ్ డివిజన్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, రైటర్లు ఉన్నారు.

# వైవిధ్యమే జీవం..!



## నేడు అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం

- ప్రపంచీకరణతో వెంటాడుతున్న ముప్పు
- జిల్లాలో అంతరించిపోతున్న అరుదైన పక్షిజాతులు
- అభివృద్ధి పేరిట విధ్వంసం
- తగ్గిపోతున్న పచ్చదనం
- కాలుష్యమే కారణం
- వన్యప్రాణులను కాపాడుకుందాం

**ఆదిలాబాద్ ప్రతినిధి, మే 21 (ప్రభాత సమాచారం)**
ఈ సృష్టి ఒక నాటకరంగం.. సకల ప్రాణులూ ఆ జీవన్నాటకంలో ప్రాతధారులు. ఏనుగు మొదలు చలిచీమ దాకా ప్రతి పాత్రాల కీలకమైందే.. ఏ ఒక్కటి లేకపోయినా వైవిధ్యం దెబ్బతింటుంది.. భూమిపై జీవాల మధ్య భేదాన్నే 'జీవవైవిధ్యం' అంటాం. మన జీవనశైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కిపోతుంది. దీంతో జీవవైవిధ్యం దెబ్బతింటోంది. ఎన్నో జీవజాతులు అంతరించిపోతున్నాయి. అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి కొందరు అంతమొందిస్తున్నారు.
భూమి మీద ప్రతీ జీవికి ఒక ప్రత్యేక ఉంది. ఈగ, దోమ, గద్ద, ఎద్దు, నత్త, పీత సూక్ష్మజీవులు ఎంతో కొంత ప్రాధాన్యం కలిగి ఉన్నాయి. ఇవన్నీ పరోక్షంగా ఒకదానికొకటి ఆధారపడి జీవిస్తూ ప్రకృతిలో ఆహ్లాదాన్ని నింపుతూ వాటి ధర్మాన్ని అవి నిర్వర్తిస్తున్నాయి. మానవుడి విలాసవంత మైన జీవితం ప్రకృతిని శాసిస్తు న్నందున మానవ మనుగడ తో జీవ వైవిద్యం ప్రశ్నార్ధకంగా తయారైంది. జీవ వైవిధ్యానికి ఆయువు పట్టుగా నిలిచిన అడవులు, నీటి ఆవాసాలు ధ్వంసమై పోతున్నాయి.
వీటిపై ఆధారపడి జీవిస్తున్న కోట్లాది జీవరాశుల మనుగడ ప్రశ్నర్థకంగా తయారైంది. పులులు, రుతలు, ఎలుగు బంట్లు, జింకలు, మనుబోతులు, నీలుగాయి, రాబందులు, సీతాకొకచిలు కలు, బట్టమేక పిట్టలు, ఊర పిచ్చుకలు, పాలపిట్టలు, అడవి పావురాలు, రకరకాల అడవి కోళ్లు, తదితర పక్షులు కనిపించకుండా పోయా యి. ఈ నెల 22 బుధవారం ప్రపంచ జీవవైవిధ్య సంరక్షణ దినం సందర్భంగా 'ప్రభాత సమాచారం' ప్రత్యేక కథనం..
మానవునీటి పాటు సకల జీవుల మనుగడ జీవవైవిధ్యం పైనేనే ఆదరపడి ఉంది. చీమ నుండి పెద్ద ఏనుగు వరకు ఒక జీవి మరొక జీవి మనుగడకు ప్రత్యక్షంగా లేక పరోక్షంగా సహకరిస్తుంది. మానవునితో పాటు సకల జీవుల మను గడ జీవవైవిధ్యం పైనే ఆధారపడి ఉంది.. ఈ భూగోళం మానవ శరీరం లాంటిది. జీవ వైవిధ్యం మానవ శరీరం అనుకుంటే అందులోని ఏ జాతి జీవులు నశించినా దాని ప్రభావం మానవజాతి పై పడక తప్పదు. ఈ నిజాన్ని పర్యావరణ శాస్త్రవేత్తలు గుర్తించినా ఎంత మాత్రం ఫలితం ఉండదు. ప్రపంచంలోని ప్రతి మనిషి గుర్తించాలి. అప్పుడే జీవ వైవిధ్యం మనుగడ సాగిస్తుంది. భూగోళంపై ఉన్న సకల ప్రాణులు ఒక జీవి మరొక జీవి పై ఆధారపడి ఉంది. అన్ని ప్రాణులకు ఆహారం లభించాలంటే జీవులన్నీ బతకాలి.

**వైవిధ్యం నిలవాలి..**
అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని మే22ననిర్వహించి ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో అవగహానకలిగించడానికి 1992 సంవత్సరంలోకెన్యా దేశంలోని నైరోబి నగరంలో ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ప్రతి సంవత్సరం వేర్వేరు సందేశాలతో కార్యక్రమాలు ననిర్వహిస్తుంది. 2021 సం.లో "వి ఆర్ పార్ట్ ఆఫ్ ద సొల్యూషన్ ఫర్ నేచర్" అనే సందేశంతో అవగాహన కల్గిస్తుంది.

**జీవవైవిద్యం ఇలా..**
భూగోళంపై ఉన్న వివిధ జీవుల మధ్య గల భేదాన్నే 'జీవవైవిధ్యం' అంటాం. నేడు మన భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవ వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. మన జీవనశైలితో పర్యావ రణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కి పోతుంది.జీవవైవిధ్యం దెబ్బతింటోంది. ఎన్నో జీవజాతులు అంతరించిపోతున్నాయి.ప్రతి ఇంటిలో పిచ్చుకలు ఉండేవి. రానురానూ అవి కనుమరుగైపోతున్నాయి.

**జీవుల ఆవిర్భావం ఇలా జరిగింది..**
సుదీర్ఘ కాలం దాదాపు 200 కోట్ల సంవత్సరాల పూర్వం భూగోళం మండుతున్న అగ్ని గోళంలా ఉండేది. నేటికి దాదాపు వంద కోట్ల సంవత్సరాల క్రితం కాలక్రమేణ చల్లబడి ప్రాణకోటి ఆవిర్భవించింది. సూక్ష్మజీవి రూపంలో తొలిజీవి ప్లాజిల్లేటఅనే ఏక కణ జీవి ప్రీ బయాటిక్ సూప్ అనే సముద్రం అడుగు భాగంలో పుట్టిందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. తొలుత వృక్షాలు ఆ తర్వాత జంతుజాలం అవతరించాయి. ఇందులో ఆధునిక మానవజాతి కూడా ఉంది. ఇప్పటివరకు 17 లక్షల జాతులను మాత్రమే గుర్తించ గలిగారు. ప్రకృతిలోని అనంత జీవకోటిలో ప్రతి జీవి మనుగ‌డకు ప్రత్యేక కారణం ఉంటుంది. ఏ ఒక్క జీవి అంతరించిన మొత్తం జీవావరణం పై ప్రభావం చూపుతుంది.



**జీవ వైవిధ్య కేంద్రం కవ్వాల్ టైగర్ రిజర్వ్...**
జిల్లాలోని కవ్వాల్ పెద్ద పులుల సంరక్షణ కేంద్రం జీవవైద్యానికి ప్రతీక. అటవీ వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం జన్నారం, నిర్మల్‌ప్రాంతాలను కలుపుకొని 8931 చదరపు కి.మీ.మేర 1964 సంవత్సరంలో కవ్వాల్ అభ్యారన్యం నెల కొల్పబడింది. పులులు పలు రకాల వన్యజీవులతో అభయారణ్యంలో ఉన్నాయి. బయోడైవర్సిటీ హెరిటేజ్‌సైట్‌గా ఉంది. సంవత్సరంలో కవ్వాల్ అభయారణ్యం దీనిని జీవవైవిద్య రంగా తీర్చిదిద్దారు. అడవుల్లో అధికంగా చుక్కల దుప్పి, మెకాలు, కృష్ణ జింకలు, కొండ గొర్రెలు, కుందేలు, కోతులు, కంజు పిట్టలు, పాలపిట్ట, నెమలి, చిలుకలు, పావురాలు, మంగలి పాటలు పిచ్చుకలు తీతువు పిట్ట, గద్దలు, కాకులతో పాటు నలభై ఆరు రకాల పక్షి జాతులు ఉన్నాయి. పెద్దపులి, చిరుతపులి, కొండ సింగం, తోడేలు, గుంట నక్కలు, ముంగిసలు, ఎలుగుబంట్లు, పందులు కనిపిస్తాయి. నీలుగాయి, సాంబ, పళ్ళునొప్పి జాతి జంతువులు కనువిందు చేస్తుంటాయి. మంచిర్యాల జిల్లాలోని మొసళ్ళ పునరావాస కేంద్రం తెలంగాణాకే ప్రత్యేకం.

**పచ్చదనం పెరగాలి..**
అటవీ సంపద తరిగిపోవడం వలన పక్షులకు, జంతువుల సహజ సిద్ధమైన ఆవాసాలు కోల్పోయి వాటి జీవన విధానానికి ముప్పు వాటిల్లడంతో అంతరించి పోతున్నాయి. భూగోళంపై జీవిస్తున్న అన్ని జీవకోటి ప్రాణులతో మానవుడికి ప్రత్యక్షంగానో, పరోక్షంగా సంబంధాలు ఉన్నాయి. మానవుడి దెబ్బకు పుడమి పేగు తెంచుకుని అడవులపై ఆధారపడి జీవిస్తున్న చాలా ప్రాణులు కనుమరుగవుతున్నాయి. అభివృద్ధి పేరిట సాగుతున్న విధ్వంసం కారణంగా నేడు భూతాపం విపరీతంగా పెరుగుతోంది. మానవాళి చర్యల కారణంగా ఓజోన్ పొర చిద్రమవుతూ భూగోళాన్ని మరింతా వేడి పుట్టిస్తోంది. అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతున్న మనం జీవ వైవిధ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఎన్నో పర్యావరణ సమస్యలను, భయంకర విపత్తులను కారణమవుతున్నాం. జీవ వైవిధ్య సమతుల్యంగా ఉంటేనే మానవుడి జీవనం ముందుకు సాగుతుంది. పచ్చదనం పెంపునకు, జంతుజాలాన్ని కాపాడేందుకు కృషి చేసిప్పుడే జీవివైవిధ్యం వర్ధిల్లుతుంది.

**ఇలా కాపాడుకోవచ్చు..**
మానవ మనుగడకు జీవ వైవిధ్యం ఆధారం. కావున రక్షించవలసిన ఆవశ్యకత ప్రతి పౌరుని పైన ఉంది.వన నిర్మూలనకు అడ్డుకట్ట వేస్తూ నరికిన ప్రతి చెట్టుకు మరొక 2 చెట్లు పెంచాలి. జీవ వైవిధ్య పర్యావరణ చట్టాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు శిక్షలను మరింత కఠినతరం చేయాలి. 1972 వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని పటిష్టం చేయాలి. అటవీ, వ్యవసాయయ తోటల పెంపకాన్ని అనుమతించకూడదు. దేశంలోని 497 అభయారణ్యాలు 27 టైగర్ ప్రాజెక్ట్ పరిశోధన శాల ప్రత్యేకంగా నిర్వహించాలి. పర్యావరణ దినం, భూగోళం సంరక్షణ దినం,జీవ వైవిధ్య దినోత్సవాల సందర్భంగా ప్రజల్లో, విద్యా సంస్థలలో ఆవాహన కలిగించాలి. జీవ వైవిధ్య సదస్సులో జరిగిన తీర్మానాలను ఆచరనలోకి రావాలి.

**మన అలవాట్లు మార్చికోవాలి...**
జీవ వైవిధ్యాన్ని హాని చేసే మానవ జీవన శైలిని మార్చుకోవాలి. జంతువుల్ని మొక్కల్ని పరిరక్షించుకోవాలి. సేంద్రియ ఎరువుల వినియోగం పెంచి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు విరివిగా అవలంభించాలి. ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుంది అప్పుడే జీవ వైవిధ్యం ఫలాలు రేపటి తరాలకు అందుతాయి.

# చూస్కోండి.. రాస్కోండి



- డిగ్రీ పరీక్షల్లో జోరుగా మాస్ కాపీయింగ్...
- ఇచ్చోడలో జోరుగా చూచిరాతలు
- ఎక్కడ చూసిన దర్శనమిస్తున్న చిట్టీలు..
- గతంలో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది కారుపై రాళ్ల దాడి
- ఇన్విజిలేటర్లు, నిర్వాహకులపై అనుమానాలు
- హెల్పింగ్ ఫీజుల పేరిట విద్యార్థుల నుంచి వసూలు
- ప్రైవేటు యాజమాన్యాల ఇష్టారాజ్యం

**ఇచ్చోడ, మే 21 (ప్రభాత సమాచారం)**
తరగతి గదిలో.... విద్యార్థులు పుస్తకాలు చూసి రాస్తారు..! పరీక్షా కేంద్రంలో పుస్తకాలు లేకుండా రాయాలి.! కానీ ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని నాలుగు డిగ్రీ కళాశాలలో పరీక్షలు చూస్తే... అది తరగతి గదో పరీక్షా కేంద్రమో కనిపెట్టడం కష్టమే. డిగ్రీ కళాశాలలో మాస్ కాపీయింగ్ జోరుగా సాగింది. విద్యార్థులు చిట్టిలు ముందు పెట్టు కుని.. జవాబు పత్రాలు నింపేశారు. ఓ రకంగా చెప్పాలంటే చూచిరాతల్లో పోటీ పడ్డారు. ఇన్విజిలేటర్లు, పరీక్ష నిర్వా హకులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. హెల్పింగ్ ఫీజుల పేరిట విద్యార్థుల నుంచి భారీగా డబ్బు వసూలు చేసి నందుకే... ఇన్విజిలేటర్లు మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహి స్తున్నారని.. ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో మాస్ కాపియింగ్ బట్టబయలైంది. డిగ్రీ పరీక్షలో జోరుగా సాగుతుంది మాస్ కాపియింగ్. యథేచ్ఛగా విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నా, చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు అబ్జర్వర్లు. మండల కేంద్రంలోని నాలుగు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ నాల్గవ సంవత్సరం సెమిస్టర్ పరీక్షల్లో జోరుగా మాస్‌కాయింగ్ జరుగుతోంది.. కాలేజీ అవరణలో ఎక్కడ చూసిన జవాబు మైక్రో జిరాక్స్ చిట్టిలే దర్శనమిస్తున్నయి. ఇచ్చోడలో పక్కా డీల్ చేసుకుని మరి మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నారు యాజమాన్యాలు. మా విద్యార్థులను మీరు చూసుకోండి, మీ విద్యార్థులను మేము చూసుకుంటామనే ఒప్పందంలో భాగమే ఇదంతా అనే చర్చ కూడా నడుస్తోంది. ఈ క్రమంలోనే అబ్జర్వర్లు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇంతజరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. డిగ్రీ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌ను అరికట్టాల్సిన అధికారులు అవేమీ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.. మండల కేంద్రంలోని నాలుగు ప్రధాన డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాస్తున్న కేంద్రాల్లో విచ్చలవిడిగా మాస్ కాపీయింగ్ జరుగుతోంది. చిట్టిలు పెట్టుకుని మరీ విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. ఇది తప్పు అని చెప్పాల్సిన అబ్బర్వర్‌లు కూడా కాపీయింగ్‌కు సహకరిస్తున్న పరిస్థితి. కాగా మాస్ కాపీయింగ్‌పై కొందరు విద్యార్థులు 'ప్రభాత సమాచారం'కు సమాచారం ఇచ్చారు. విద్యార్థుల సమాచారం మేరకు అక్కడికి వెళ్లి చూడగా ఎక్కడ చూసినా జవాబు చిట్టిలు కనిపించాయి.. ఇదిలా ఉంటే ఎక్కడైనా పట్టణాల్లో చదవడాన్ని చాలామంది ఇష్టపడతారు. జిల్లాలో మాత్రం ఇతర ప్రాంతాల నుంచి ఇచ్చోడకు వచ్చి డిగ్రీ చదువుతున్నారు. చదువు బాగా చెబుతారని కాదు. సులువుగా పాస్ కావాలంటే ఇక్కడ డిగ్రీలో చేరితే సరిపోతుందని భావిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన కళాశాలల యాజమాన్యాలు.. కాసుల వేటలో పడి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి. ఉచితాలు, పాస్ పక్కా అంటూ వారిని చేర్చుకుంటూ జోరుగా చూచిరాతలను ప్రోత్సహిస్తున్నాయి. ఇటీవల ప్రారంభమైన డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో జోరుగా కాపీయింగ్ సాగడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఇచ్చోడ కేంద్రంలో విద్యార్థులు ప్రవేశం పొందుతున్నారు. ఇప్పటికే ఇక్కడ 5 డిగ్రీ కళాశాలలు ఉండగా, అందులో ఒకటి ప్రభుత్వ కళాశాల. విద్యార్థులకు మాయమాటలు చెప్పి కళాశాలల్లో చేర్పించడం, పరీక్షలకే రావాలని సూచించడంతో అటువైపే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. పరీక్షల్లోనూ మాస్ కాపీయింగ్‌కు ప్రోత్సహించడంతో ఎలాగైనా పాస్ కావచ్చునే భరోసా విద్యార్థుల్లో నెలకొంది. సరైన అర్హతలులేని అధ్యాపకులను నియమించినా, పట్టుమని పది రోజులైనా కళాశాలలకు వెళ్లకుండా విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడం విస్మయానికి గురిచేస్తోంది. వీరు కనీస విద్యాసామర్థ్యం లేకపోవడంతో పోటీ పరీక్షల్లో రాణించే పరిస్థితి లేదు. గతంలో ఇచ్చోడలో కాపీయింగ్‌కు పాల్పడిన విద్యార్థులను డిబార్ చేయడంతో ఏకంగా ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది కారుపై రాళ్లు రువ్వారు. అప్పటి నుంచి డిబార్ల సంఖ్య తగ్గడం మరింత విస్మయానికి గురిచేస్తోంది. ప్రైవేటు యాజమాన్యాల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేసే పరిస్థితి లేదు. పాలకుల అండదండలు ఉండటంతో అటువైపు కన్నెత్తి చూడటం లేదు. సాధారణంగా ఆదిలాబాద్‌లోనే అనేక కళాశాలలు ఉన్నాయి.. అక్కడి విద్యార్థులు సైతం ఇచ్చోడలోనే ప్రవేశాలు పొందుతున్నారు. తమను ఉత్తీర్ణులను చేస్తారనే నమ్మకం ఉండడంతో వారి సంఖ్య పెరుగుతోంది. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.






- అకాలవాన అన్నదాతను ఏడిపిస్తోంది
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గాలివాన బీభత్సం
- అకాల వర్షం.. అన్నదాత ఆగమాగం
- రెండు,మూడు రోజులుగా ఈదురుగాలులు,వర్ష బీభత్సం
- వేలాది ఎకరాల్లో వరి, మామిడి పంటలకు నష్టం
- కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో తడిసిన ధాన్యం
- నిర్మల్‌లో కొట్టుకుపోయిన టార్పాలిన్లు..
- మార్కెట్ యార్డుల్లో వర్షం నీటిలోకొట్టుకుపోయిన వడ్లు
- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో
- కన్నీరు మున్నీరవుతున్న రైతులు



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అకాలంగా కురిసిన భారీ వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత కొన్ని రోజులుగా భానుడి ప్రతాపంతో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు బుధవారం కురిసిన అకాల వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. దింతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. జిల్లాలోని ఉట్నూర్, ఇచ్చోడ, గుడిహత్నూర్, బేల, తాంసి, భీంపూర్ తదితర మండలాల్లో భారీగా వర్షం కురిసింది. ఈదురుగాళ్లతో కూడిన భారీ వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో ఇంటి పైకప్పులు లేచిపోయాయి. మరోవైపు పలు మండలాల్లో జొన్న పంటను మార్కెట్ కు తీసుకువచ్చిన రైతులు అకాల వర్షంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీగా కురుస్తున్న అకాల వర్షాలతో బేల మండలంలోని మార్కెట్ యార్డులో రైతులు ఇబ్బందులు పడ్డారు. విక్రయానికి తెచ్చిన జొన్న పంట తూకం అయినప్పటికీ లారీలు లేకపోవడంతో పంటను తరలించడం లేదంటూ, దీంతో కలెక్టర్ గారు పంట నానుతోంది తమ పంటను గోదాములకు తరలించాలంటూ రైతులు వేడుకుంటున్నారు. మరోవైపు భారీ వర్షంతో బేలలో జరిగిన అంగడిలో అంత ఆగమాగం అయింది. ప్రతి బుధవారం బేలలో అంగడి (బజార్) నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలోనే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారస్తులు తమ తమ దుకాణాల కోసం గుడారాలు వేసుకోగా ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో గుడారాలని కూలి పోయి దుకాణంలోని సామాగ్రి వర్షానికి తడిసిపోయింది. దీంతో వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు

### అకాల వర్షంతో అన్నదాత ఆగమాగం...

బజార్‌హత్నూర్ మండలంలో అకాల వర్షం, గాలివాన బీభత్సవం సృష్టించింది. బుధవారం కురిసిన వర్షంతో అన్నదాత ఆగమాయ్యడు. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షం తో ప్రజలు ఇబ్బందుల పాలయ్యారు. పలు చోట్ల చెట్ల కొమ్మలు, విద్యుత్ తీగలు నేలపై పడ్డాయి. దీంతో పాటు మండల కేంద్రంలోని మార్కెట్ కేంద్రం లో భారీగా వర్షపు నీరు చేరడంతో రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జొన్న బస్తాల మధ్య నీరు చేరడం తో నీటిని తొలగించేందుకు ఎన్నో అవస్థలు పడుతూ నీటిని తొలగొస్తూ ఉంటే మరో పక్క ఏడాతేరాపి లేకుండా కూరుస్తున్న వర్షం తో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనాలని రైతులు వేడుకుంటున్నారు.

### కొనుగోళ్లలో జాప్యంపై రోడ్డెక్కిన రైతులు..

**ముథోల్ :** యాసంగిలో రైతుల పండించిన వరి ధాన్యం కొను గోలను వేగంగా చేపట్టాలని కోరుతూ బుధవారం లోకేశ్వరం, కుంటాల, నర్సాపూర్ గ్రామాలకు చెందిన రైతులు అర్లీ ఎక్స్ రోడ్ వద్ద బైంసా రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన 100 మంది రైతులు రోడ్డుపైకి ఎక్కి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొనుగోలు ఆలస్యం చేయడం వల్ల వర్షాలు కురిసి పంట తడిసిపోతుందని కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయడంలో కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళన చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడించి రాస్తారోకోను విరమింపచేశారు. రైతుల ఆందోళనకు





బీఆర్ఎస్ నేతలు మద్దతు పలికారు.

### రైతుల నిరసన.. ఆర్డీవో హామీతో ఆందోళన విరమణ...

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తుండటంతో బుధవారం మండలంలోని అర్లి(కే) క్రాస్ రోడ్ వద్ద నిర్మల్-భైంసా 61 జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు రాస్తా రోకో చేశారు. రెండు రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండగా ధాన్యం తడుస్తోందని రైతులు వాపో యారు. విషయం తెలుసుకున్న భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి ఘటనా స్థలికి చేరుకున్నారు. రైతులు ఆర్డీవోకు సమస్య వివరించారు. రెండురోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేస్తామని ఆర్డీవో హామీ ఇవ్వగా వారు శాంతిం చారు. గంటన్నరపాటు రాస్తారోకో చేయగా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచి ట్రాఫిక్ స్తంభించింది. భైంసా టౌన్ సీఐ గోపీనాథ్, ఏఎస్సైలు దేవన్న, శంకర్, లింబాద్రి పరిస్థితిని చక్కదిద్దారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్, సోషల్ మీడియా ఇన్చార్జి దశరథ్, మండల కన్వీనర్లు దత్తాత్రి, కోర్వ శ్యామ్, అశోక్ రాథోడ్, రాజుర అనిల్, రజనీకాంత్, రావుల పోశెట్టి, అసడే సజన్, వంశీ హుస్సేన్ పాల్గొన్నారు.

### నిర్మల్ జిల్లాలో...

జిల్లాలో మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం, సాయంత్రం ఉరుములు, మెరుపులతో కురిసిన అకాల వర్షం రైతుల వరి ధాన్యాన్ని తడిపేసింది. రైతులు రాత్రిపూట ధాన్యం తడవకుండా ఉండేందుకు నానా తిప్పలు పడ్డారు. చాలా కొనుగోలు కేంద్రాల్లో తూకంలో జాప్యం కారణంగానే ధాన్యం తడిసినట్లు రైతులు ఆరోపించడం గమనార్హం. లోకేశ్వరం మండలం జోహార్‌పూర్, అబ్దుల్లాపూర్, రాయపూర్ కండ్లీ, ధ ర్మోరా, పంచగుడి, పిప్రి, వట్టోలి, గడ్చంద, రా జూర, అర్లి, గొడిసెరా, నగర్ తదితర గ్రామాల్లో మంగళవారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షానికి వరి, నువ్వు చేన్లు నేలవాలాయి. కల్లాల్లో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. లక్ష్మణచాంద మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షానికి వరి, నువ్వు ధాన్యం తడిసింది. కల్లాల్లో ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. లక్ష్మణచాంద మండలంలో బుధవారం సా యంత్రం కురిసిన కుండపోత వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. కుంటాల మండలంలోనూ బుధవారం వేకువజాము నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం కురిసింది. అప్రమత్తమైన రైతులు కల్లాల వద్దకు పరుగులు పెట్టి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పారు. బుధవారం ఉదయం కురిసిన వర్షానికి భైంసా మండలంలోని దేగాం, ఇలేగాం, కామోల్, కుంసర, వానల్పాడ్, మహాగాం తదితర గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులు అవస్థలు పడ్డారు. వాలేగాం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి ముద్దయింది. భైంసా పట్టణంలోనూ భారీ వర్షం కురిసింది. మామడ మండలం పొన్కల్, మామడ, కొరిటికల్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న, రైతులు సంచుల్లో నింపుకొన్న ధాన్యం తడిసింది. తానూరు మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఖానాపూర్ మండలంలోని పలు కొనుగోలు కేంద్రాల ఆవరణలో రైతులు ఆరబెట్టిన ధాన్యం వరదనీటికి కొట్టుకుపోయింది. ఖానాపూర్ పట్టణంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురియగా ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. శివాజీనగర్, బస్టాండ్ ఏరియాలో వరదనీరు డ్రైనేజీల నుంచి రోడ్లపై వరదలా పారింది. దీంతో పట్టణవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిర్మల్ రూరల్ మండలం వెంగ్వాపేట్, తాంశా, కౌట్ల(కే) చించోలి, ముజ్జిగాలో భారీ వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. పెంబి మండలంలో బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వరి, నువ్వు పంటలు, కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం





కుప్పలు తడిసి పోయాయి. కొన్ని చోట్ల వడ్లు వరద ఉధృతికి కోట్టుకుపోయాయి. మండలంలోని మందపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడవకుండా ఎస్సై హన్మాండ్లు రైతులతో కలిసి కుప్పలపై టార్పాలిన్లు కప్పి సాయపడ్డారు. దస్తురాబాద్ మండలంలోనూ ఇదే పరిస్థితి ఉంది. పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోగా సంబంధిత సిబ్బంది పునరుద్ధరించారు. మొత్తంగా అకాల వర్షం అన్నదాతలను అతలాకుతలం చేసింది.

### ఆసిఫాబాద్ జిల్లాలో...

యాసంగిలో ఎన్నో ఆశలతో సాగు చేసిన వరి ధాన్యం వర్షార్పణం అవుతోంది. అకాల వర్షాలు అన్నదాతలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. నెలలపాటు కష్టపడి పండించిన వడ్లు కొనుగోలు కేంద్రాల్లోనే తడిసిపోతోంది. ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండటం, రెండు రోజులుగా ఆకాశం మబ్బులు పట్టిఉండటంతో ధాన్యం కాపాడుకు నేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత దహెగాం మండలంలో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటా పూర్తయినా లారీలు రాకపోవడంతో బస్తాలు కదలడం లేదు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు రాత్రిపూట అంధకారంలో గడిపారు. పెంచికల్పేట్ మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం కాపాడుకోవడానికి రైతులు టార్పాలిన్లు కప్పారు. గాలి దుమారానికి కవర్లు కొట్టుకుపోయి ధాన్యం తడిసింది. కౌటాల మండలంలో సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. చెట్ల కొమ్మలు విరిగిపోవడంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సాండ్గాం, వీరవెల్లి, కౌటాల, ముత్తంపేట, గుడ్లబోరి గ్రామాల్లో నూర్పిడి చేసి ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. వీరవెల్లిలోని కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తడవకుండా కవర్లు కప్పడానికి రైతులకు తిప్పలు తప్పలేదు. మూడు రోజులుగా సాయంత్రం మబ్బులను చూసి ధాన్యంపై టార్పాలిన్లు కప్పుకోవడం, ఉదయం మళ్లీ ఎండకు తీయడం ఇబ్బందిగా మారింది. గురుడుపేట సహకార సంఘం ఆధ్వర్యంలో కౌటాల, ఐకేపీ ఆధ్వర్యంలో సాండ్గాం, వీరవెల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇటీవలే ప్రారంభించారు. సరిపడా స్థలం లేకపోవడంతో రైతులు ఇళ్ల వద్దనే ధాన్యం ఆరబెట్టుకుంటున్నారు.

## రైతులు అధైర్య పడొద్దు..
## తడిసిన ధాన్యాన్ని కొంటాం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్..

**ఖానాపూర్, మే 21 (ప్రభాత సమాచారం)**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు అధైర్య పడద్దని, కల్లాల్లో ఉన్న తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. మేరకు బుధవారం సాయం కాలం ఖానాపూర్ నియోజ కవర్గంలో కురిసిన భారీ వర్షానికి రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఎవరు కూడా అధైర్య పడద్దని, ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్, జన్నారం, మండలాల్లో వరి రైతులు నష్టపోయిన పరిస్థితి తమ దృష్టికి వచ్చిందని, ఆ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు తగు నిర్ణయం తీసుకుంటుందని ఎమ్మెల్యే వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా ఆయన రైతులకు భరోసా కల్పించారు.



## జాక్ పాట్ కొట్టేసిన ప్రేమలు బ్యూటీ..

కోలీవుడ్ స్టార్ సూర్య ఇటీవలే 'రెట్రో' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కార్తిక్ సుబ్బారాజు తెరకెక్కించిన ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా తర్వాత సూర్య టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరీతో ఓ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన సంగతి తెలిసందే.మొదలైన సినిమా. కాగా, తాజాగా ఈ సినిమాను పట్టాలెక్కించారు. సోమవారం పూజ కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. డైరెక్టర్ వెంకీ అట్లూరి, సూర్య, త్రివిక్రమ్, నిర్మాత నాగవంశీ, జీవీ ప్రకాష్, మమిత బైజు తదితరులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మాత నాగవంశీ డైరెక్టర్ చేతికి స్క్రిప్ట్ అందించగా.. త్రివిక్రమ్ నటీనటులపై క్లాప్ కొట్టారు. #సూర్య 46 వర్కింగ్ టైటిల్ తో సినిమాను ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను చిత్రబృందం సోషల్ మీడియాలో పంచుకుంది. ప్రేమలు సినిమాతో ఒక్కసారిగా పాపులరైన యంగ్ బ్యూటీ మమిత బైజు వరస ఆఫర్లను అందుకుంటోంది. కెరీర్ ప్రారంభంలోనే స్టార్ హీరోలతో జతకట్టే ఛాన్స్ కొట్టేస్తుంది. ఇప్పటికే దళపతి విజయ తో కలిసి 'జన నాయగన్' సినిమా చేస్తున్న ఈ బ్యూటీ.. ఇప్పుడు సూర్యకు జోడీగా ఎంపికైంది. #సూర్య 46 లో ఫీమేల్ లీడ్ గా నటిస్తోంది. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై నాగ వంశీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు. లక్కీ భాస్కర్, వాతి సినిమాల తర్వాత జీవీ ప్రకాష్, వెంకీ కాంబో మరోసారి రిపీట్ అవుతోంది. లక్కీ భాస్కర్ సక్సెస్ తర్వాత వెంకీ నుంచి రాబోతున్న ఈమూవీ పై ప్రేక్షకులలో అంచనాలు భారీగా ఉన్నాయి.



## పొలాల నుంచి ప్రపంచ వేదిక వరకు..

మిస్ వరల్డ్ 2025 వేడుకలు హైదరాబాద్ వేదికగా అట్టహాసంగా జరుగుతున్నాయి. ఈరోజు హెడ్ టూ హెడ్ ఛాలెంజ్ లో భాగంగా మిస్ ఇండియా నందిని గుప్తా స్పీచ్ ప్రేక్షకుల మనసులను తాకింది. భారతదేశ ఆత్మను ప్రతిబింబిస్తూ, సంస్కృతి, ఓర్పు, ఆశయాల కలయికగా ఆమె తన జీవన ప్రయాణాన్ని చక్కగా వివరించారు. తను ఒక రైతు కుమార్తెగా మొదలై, మోడల్, నటి, సామాజిక సేవా కార్యకర్తగా ఎదిగిన తన ప్రయాణం గురించి తెలిపారు. "మన భారతదేశ ఆత్మ.. సంప్రదాయాల రేకల మధ్య, రేపటి కలల వైపుగా నడుస్తుంది" అంటూ నందిని తన ప్రసంగాన్ని ప్రారంభించారు. కోటా జిల్లాలోని పసుపు పంటల మధ్య, ట్రాక్టర్ల మోతలు, కథక్ నాట్య స్వరాల మధ్య తన బాల్యం గడిచిందని చెప్పారు. అక్కడే ఆమెకు కుటుంబ విలువలు నేర్చుకున్నారని వివరించారు.ఆ ఉపన్యాస వేదికపై నందిని గోల్డ్ కలర్ లెహంగా ధరించి, భారత సంప్రదాయాన్ని ఆధునికతతో మిళితం చేసిన రూపంలో మెరిసిపోయారు. ఆమె దుస్తులు నాణ్యమైన అద్దకం, కళాత్మకతతో నిండి, భారతీయ శిల్పకళను ప్రతిబింబించాయి.నందిని 'ప్రాజెక్ట్ ఏకతా' అనే సామజిక సేవా కార్యక్రమం ద్వారా మానసిక వైకల్యం, దివ్యంగులలో స్ఫూర్తిని నింపుతున్నారు. "ప్రాజెక్ట్ ఏకతా". ఇది కేవలం దానం చేసే ప్రాజెక్ట్ కాదు. ఇది ఒక సంఘం – ఎలాంటి తేడాలు లేకుండా భిన్న సామర్థ్యాలు ఉన్నవారిని గౌరవించే వేదిక అని తెలిపారు. నందిని గుప్తా ఈ పోటీలో గెలవాలనుకోవడమే కాకుండా, అవకాశాలు లేనివారికి ఒక వెలుగులా ఉండాలని అంటుకుంటున్నట్లు తెలిపారు. ఆమె స్పీచ్‌కి వచ్చిన స్పందన చూస్తే, భారతదేశానికి 7 ఏళ్ల తరువాత 7వ Miss World కిరీటం వచ్చే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.



## వావ్ భాగ్యశ్రీ బోర్సే ఎంత హాట్‌గా ఉందో..

తెలుగులో ప్రస్తుతం ట్రెండింగ్ హీరోయిన్‌లో భాగ్యశ్రీ బోర్సే ఒకరు. మిస్టర్ బచ్చన్ మూవీతో తెలుగు ఇండస్ట్రీకి భాగ్యశ్రీ ఎంట్రీ ఇచ్చింది. సోషల్ మీడియాలో మత్తు కళ్లతో కుర్రాళ్లను మాయ చేస్తున్న ఫొటోలను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతున్నాయి. తెలుగులో ప్రస్తుతం ట్రెండింగ్ హీరోయిన్‌లో భాగ్యశ్రీ బోర్సే ఒకరు.మిస్టర్ బచ్చన్ మూవీతో తెలుగు ఇండస్ట్రీకి భాగ్యశ్రీ ఎంట్రీ ఇచ్చింది. ఈమె ఇటీవల సోషల్ మీడియాలో బ్లూ డ్రెస్‌లో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. మత్తు కళ్లతో కుర్రాళ్లను మాయ చేస్తున్న ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## మరోసారి థియేటర్లలోకి మాయాబజార్..




ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్.వి.రంగారావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, ముక్కామల, మిక్కిలినేని, అల్లు రామలింగయ్య, ఆర్. నాగేశ్వర రావు, సూర్యకాంతం, రమణా రెడ్డి వంటి దిగ్గజ నటీనటులు ప్రధాన పాత్రల్లో నటించిన గొప్ప పౌరాణిక చిత్రం మాయాబజార్. విజయా ప్రొడక్షన్స్ పతాకంపై నాగిరెడ్డి, చక్రపాణి ఈ చిత్రాన్ని అత్యంత అద్భుతంగా తెరకెక్కించారు, దర్శకుడు కె.వి.రెడ్డి మాయాబజార్ ను ఓ సెల్యులాయిడ్ కావ్యంగా మలిచారు.గ్రాఫిక్స్ అనే మాటే పుట్టని రోజుల్లో తీసిన మాయాబజార్ వెండితేర మీద అద్భుతాలను ఆవిష్కరించింది. 1957 మార్చి 27న విడుదైన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. అప్పటి నుంచి ఎన్నో తరాల ప్రశంసలను అందుకుంటూనే ఉంది. ఈ సినిమాలో ప్రతీ క్రాఫ్ట్ ఒక స్టడీ మెటీరియల్ గా ఉపయోగపడుతుంది. మాయాబజార్ కు పింగళి నాగేంద్రరావు మాటలను రాస్తే...ఛాయాగ్రాహకుడు మార్కస్ బార్ట్ లే దాన్ని నవరసభరితంగా తెరమీద చూపించారు. ఇలాంటి అద్భుతమై మాయాబజార్ తెలుగు ప్రేక్షకులకు కనువిందు చేసేందుకు మళ్ళీ రాబోతోంది. ఎన్టీయార్ 102వ జయంతి సందర్భంగ దీనిని మళ్ళీ రీరిలీజ్ చేయబోతున్నారు. ఈ నెల 28న ఇది రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల అవుతోంది. ఈ సారి కలర్ లో మాయాబజార్ ను పెద్ద తెర మీద చూడవచ్చును. దీనికి సంబంధించిన నిన్న ప్రీరిలీజ్ ఈ వెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. మాయాబజార్ సినిమాను మరోసారి థియేటర్ లో చూడడం మరుపురాని ఎక్స్ పీరియన్స్ అని ఎస్వీకృష్ణారెడ్డి అన్నారు. నేటి ఔత్సాహిక ఫిలింమేకర్స్ మాయాబజార్ స్క్రీన్ ప్లే ఫార్మాట్ ని స్టడీ చేస్తే అది వారికి చాలా సహకరిస్తుందని చెప్పారు. ప్రఖ్యాత పూణే ఫిలిం ఇనిస్టిట్యూట్ విద్యార్థుల కోసం మేటి క్లాసిక్ `మాయాబజార్` స్క్రీన్ ప్లే పై ప్రత్యేకంగా క్లాసు చెప్తారని చెప్పారు.

# స్వగ్రామానికి చేరుకున్న మలేషియా బాధితులు



**కడెం, మే 21 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ నియోజకవర్గం కడెం, దస్తురాబాద్ మండల గ్రామాలకు చెందిన మలేషియా జైలు బాధితులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఖానాపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ సహకారంతో ఎట్టకేలకు బాధితుల స్వగ్రామం చేరుకున్నారు. ఇటీవల కాలంలో మలేషియా దేశంలో అకారణంగా జైలు శిక్ష అనుభవిస్తున్న కడెం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నరేష్, భాస్కర్, శంకర్, రాజేశ్వర్, శ్రీనివాస్, దస్తురాబాద్ మండలం మున్యాల గ్రామానికి చెందిన రవీందర్లు, ఆ దేశంలో జైలు శిక్ష అనుభవిస్తూ బాధపడుతున్న తరుణంలో జాన్సన్ నాయక్, కేటీఆర్ సహాయంతో బుధవారం వారు జైలు నుంచి విడుదలై హైదరాబాద్ చేరుకున్నారు. వెంటనే వారు కుటుంబ సభ్యులతో కలిసి కేటీఆర్‌ను కలిసి వారి సహాయం ఎల్లప్పుడూ మర్చిపోమని, జీవితాంతం రుణపడి ఉంటామని వారు కుటుంబ సభ్యులతో పాటు కన్నీటి పర్యంతమయ్యారు.



## ప్రమాదవశాత్తు పశువుల పాక దగ్ధం

**బజార్‌హత్నూర్, మే 21 (ప్రభాత సమాచారం)**
ప్రమాదవశాత్తు పశువుల పాక దగ్ధమైన సంఘటన బజార్‌హత్నూర్ మండలంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం. మండల కేంద్రానికి చెందిన కొంగర్ల రాము, రాజు అనే అన్నదమ్ములకు చెందిన పశువుల పాకలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. దీంతో గమనించిన స్థానికులు, కుటుంబీకులు మంటలను అర్పే ప్రయత్నం చేశారు. ఎంత సేపటికి మంటలు తగ్గక పోవడం తో అగ్ని మపాక సిబ్బంది కి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి అగ్నిమాపాక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పశువుల పాకలో ఉన్న పశు గ్రాసం, వ్యవసాయ పనిముట్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ దుకాణాల్లో అధికారుల తనిఖీ



**నిర్మల్, మే 21 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం నియంత్రించిన ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని నిర్మల్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్ వ్యాపారస్తులను హెచ్చరించారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని కొత్త బస్టాండ్ పాత బస్టాండ్ శివాజీ చౌక్ నారాయణరెడ్డి మార్కెట్ తదితర ప్రాంతాల్లో వ్యాపార దుకాణాల్లో తనిఖీ చేసి 20 మైక్రాన్ల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని దుకాణాలకు నోటీసులు, జరిమానా విధించినట్టు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని వ్యాపారులకు సూచించారు.

## ఇద్దరు యువకుల బైండోవర్

**నిర్మల్, మే 21 (ప్రభాత సమాచారం)**
గంజాయి విక్రయిస్తున్నారన్న అనుమానంతో జిల్లా కేం ద్రంలో ఇద్దరు యువకులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు. గుండంపెల్లి గ్రామానికి చెందిన సత్యపోలు యోగేష్, భైంసా పట్టణం పురాణ బజార్‌కు చెందిన షేక్‌కైఫ్ జిల్లా కేంద్రంలోని విశ్వనాథ్‌పేట్‌లో గంజాయి విక్రయి స్తున్నారన్న సమాచారంతో రూరల్ పోలీసులు అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా వారి వద్ద ఎలాంటి గంజాయి లభించలేదు. కానీ భవిష్యత్‌లో గంజాయి సేవించడం లేదా విక్రయిస్తారన్న అనుమానంతో వారిద్దరిని రూరల్ తహసీల్దార్ సంతోష్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఒక్కొక్కరికి రూపాయలు లక్ష జరిమానా లేదా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## 'ప్రభుత్వ ఉద్యోగులపై ఆరోపణలు సరికాదు'




**జైపూర్, మే 21 (ప్రభాత సమాచారం)**
జైపూర్ మండలంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వర్తిస్తున్న తిరుపతిపై మాదిగ హక్కుల దండోరా నాయకులు చేసిన అసత్యపు, నిరాధారమైన ఆరోపణలు ఖండిస్తున్నామని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాన్గెజిటెడ్ ఉద్యోగుల సంఘం మందమర్రి యూనిట్ అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి సతీశ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై కక్షపూరితంగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ తిరుపతి, సభ్యులు రవిచందర్, శ్రీనివాస్, ప్రశాంత్, సత్యనారాయణ, సురేశ్, ఉదేయ్ కుమార్, స్వామి, అపర్ణదేవి, రజిత, విజయ్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి




**మంచిర్యాల, మే 21 (ప్రభాత సమాచారం)**
మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్టులో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలకంఠేశ్వర రావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలోని యువతకు ప్రోత్సాహం అందించడానికి ఐటీ పరిశ్రమ అబివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఓపెన్ యూనివర్సిటీలు నెలకొల్పారని, 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు కల్పించారని, గ్రామీణాభివృద్ధి కోసం ప్రణాళికలు రచించారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఇంచార్జి రాజేశం, జైపూర్ మండల కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ట్రైబల్ సేవాదల్ ఇంచార్జి కోవ జంగు, శ్రీరాంపూర్ సేవాదల్ నాయకులు యాకూబ్ రెడ్డి, మార్కండేయ, చంద్రమౌళి పాల్గొన్నారు.

## గోవులను కబేళాలకు తరలిస్తే చర్యలు



**కాగజ్‌నగర్, మే 21 (ప్రభాత సమాచారం)**
గోవులను కబేళాలకు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం అన్నారు. పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కబేళాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ పశు వైద్యాధికారి ఫిట్ ఫర్ స్లాటర్ సర్టిఫైడ్ చేసిన పశువులను మాత్రమే కబేళాలకు తరలించాలని సూచించారు. వేస్టేజ్ను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని, పాలిథిన్ సంచుల్లో నిల్వ చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. బక్రీద్ సందర్భంగా సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో పశువైద్యాధికారి పరిమళ, సీఐ ప్రేమకుమార్, ఎస్సై సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 23న తిరంగా ర్యాలీ

**నిర్మల్, మే 21 (ప్రభాత సమాచారం)**
ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా మన దేశ సైనికులకు సంఘీభావం ప్రకటిస్తూ ఈనెల 23న సాయంత్రం 5 గంటలకు తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ మేడిసమ్మె రాజు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ర్యాలీ అంబేడ్కర్ చౌక్ నుంచి వివేక్ చౌక్కు చేరుకుంటుందని తెలిపారు. తిరంగా ర్యాలీలో ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాలవారు హాజరై విజయవంతం చేయాలని కోరారు.





## ఇసుక ఫిల్టర్ చేసే బోట్ సీజ్

**జైనథ్, మే 21 (ప్రభాత సమాచారం)**
పెన్‌గంగ నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యాపారి అభిలాష్రెడ్డితో పాటు సాంగ్వి గ్రామ వీడీసీ సభ్యులపై బుధవారం కేసు నమోదు చేసినట్లు జైనథ్ సీఐ సాయినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు పెన్ గంగ నది శివారులోని సాంగ్వి గ్రామం వద్ద ఎస్సై గౌతమ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉల్లాస్, సిబ్బందితో కలిసి దాడు లు నిర్వహించినట్లు తెలిపారు. ఇసుకను ఫిల్టర్ చేసే బోటు సీజ్ చేసినట్లు పేర్కొ న్నారు. వారిపై ఇసుక దొంగత నం, పీడీపీపీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**
బాల్య వివాహాల నిర్మూలనకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జువైనల్ జస్టిస్ బోర్డ్ ఛైర్పర్సన్ అనంతలక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా కోర్టు హాల్ లో నాల్స చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం 2024 పై జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ యువరాజ, డీసీపీ ఓ బూర్ల మహేష్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 సెక్షన్ 13 ప్రకారం బాల్య వివాహాల నిలుపుదలకు ఇకా నుంచి జూనియర్ సివిల్ జడ్జిగా తాను ఇంజెక్షన్ ఆర్డర్లను జారీ చేస్తానని చెప్పారు. బాల్య వివాహాలకు సంబంధించి తన దృష్టికి తెరవాలని డీసీపీఓను ఆదేశించారు. బాల్య వివాహాలు. బాల కార్మిక వ్యవస్థ. పిల్లలపై లైంగికదాడులు నిర్మూలనకు సైతం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్యాన్ని బంధీ చేసి వారి హక్కులకు భంగం కలిగిం చేవారిని ఉపేక్షించరాని తెలిపారు. ఇందుకు అన్నిశాఖల అధి కారులు సమన్వయంతో పని చేయాలని ఆమె కోరారు.



# విదేశీ పర్యటనకు ఆదిలాబాద్, బెల్లంపల్లి ఏవోలు

### మంత్రులు, ఐఏఎస్‌లతో కలిసి వెళ్లనున్న విశ్వనాథ్, బెల్లంపల్లికి చెందిన హార్టికల్చర్ అధికారి అర్చన



**ఆదిలాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**

వ్యవసాయ శాఖ ద్వారా విదేశాల్లో అధ్యయనం కోసం ఆ శాఖ మంత్రి, ఐఏఎస్ అధికారులతో కూడిన బృందాన్ని పంపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బృందంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి ఎం. రఘునందన్‌రావు, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ కె. సురేంద్ర మోహన్, హార్టికల్చర్ డైరెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తదితరులు ఉన్నారు. వీరితో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరికి చోటు దక్కింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో టెక్నికల్ ఏవోగా పనిచేస్తున్న విశ్వనాథ్, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన ఉద్యానవన అధికారి జె. అర్చన ఎంపికయ్యారు. వీరు నెదర్లాండ్, ఫ్రాన్స్ లోని ప్యారిస్ లలో పర్యటించనున్నారు. జూన్ 10 నుంచి 15 వరకు కొనసాగే పర్యటనలో ఆ దేశాల్లో వ్యవసాయం, ఉద్యానవన పంటల సాగు స్థితిగతులు, దిగుబడులు సాధించేందుకు అనుసరి స్తున్న విధానాలు, నూతన వంగడాల సృష్టికి అవలంభిస్తున్న పద్ధతులు వంటి పలు అంశాలపై అధ్యయనం చేయనున్నారు. మూడు రోజుల చొప్పున ఆయా దేశాల్లో పర్యటిస్తారు. రాష్ట్ర బృందంలో ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు ఉండటంతో ఇక్కడి రైతులకు సాగుపరంగా ప్రయోజనం కలిగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



## సాంకేతిక విప్లవానికి ఆధ్యుడు రాజీవ్ గాంధీ

**ఖానాపూర్, మే 21 (ప్రభాత సమాచారం)**

దేశంలో సాంకేతిక విప్లవానికి ఆద్యుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని నిర్మల్ జిల్లా ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు పలువురు వ్యాఖ్యానించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం ఖానాపూర్ కేంద్రంలోని మార్కెట్ కమిటీ యార్డు వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మజీద్, నాయకులు యూసుఫ్ ఖాన్, సత్యం, నరసయ్య, నయీమ్, షబ్బీర్ భాష, షౌకత్ పాషా, కిషోర్, అశోక్, జహీర్, బాణావత్ గోవింద నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ బాబా శవానికి అంత్యక్రియలు



**బోథ్, మే 21 (ప్రభాత సమాచారం)**

సోనాల మండల కేంద్రంలోని ఋషి ఆశ్రమంలో బీహార్ రాష్ట్ర నుండి వచ్చిన గోతి రామ్ కిషోర్ త్యాగి బాబా గత కొన్ని రోజులుగా నివాసం ఉంటున్నాడు. గత రెండు రోజులుగా తీవ్ర ఎండల ప్రభావంతో అస్వస్థకు గురయ్యాడు. భక్తులు స్పందించి వెంటనే ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. బాబాకు నా అంటూ ఎవరూ లేకపోవడంతో భక్తులు దగ్గరుండి సోనాలలోనే సంప్రదాయబద్ధంగా అంతక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఋషి ఆశ్రమ భక్తులు అవనీష్ రాజు, సూరజ్, దశరథ్, సాయి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం అసువులు బాసిన అమరుడు రాజీవ్ గాంధీ

**బోథ్, మే 21 (ప్రభాత సమాచారం)**

దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడు, గొప్ప రాజకీయ వేత్త, భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని బోథ్ మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగయ్య అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం బోథ్ మార్కెట్ యార్డులో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ప్రధానిగా రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలే నేడు దేశాభివృద్ధికి ఉపయోగపడుతున్నాయని కీర్తించారు. మాజీ మార్కెట్ చైర్మన్ గొర్ల రాజు, అబుద్, భోజన్న, మహమ్మద్ శేఖర్ భోజన్న ఉన్నారు.



## యూత్ కాంగ్రెస్ నాయకుల బాహాబాహీ

**మంచిర్యాల, మే 21 (ప్రభాత సమాచారం)**

సరస్వతి పుష్కరాలకు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణను ఆహ్వానించకుండా అవమానించడాన్ని నిరసిస్తూ బుధవారం యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో నిరసన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించేందుకు వెళ్తుండగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగరావు వర్గీయులు బూతులు తిడుతూ అడ్డుకున్నారని ఎంపీ వర్గీయులు తెలిపారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతామని చెప్పినా వినకుండా తమను అడ్డుకోవడం సరికాదని యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, ఆసంపల్లి శ్రీకాంత్ అన్నారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరుగుతుండడంతో పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పున్నం, సృజన్, మాయ తిరుపతి, దాసరి సంపత్, శ్రీశైలం, అరుణ్, రాజేశ్, వెంకటేశ్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో సోలార్ ప్లాంట్ పనులపై సమీక్ష



**మందమర్రి, మే 21 (ప్రభాత సమాచారం)**

మందమర్రి ఏరియాలో సింగరేణి నూతనంగా ఏర్పాటు చేస్తున్న 67.5 మెగా వాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ పనులపై ఏరియా జీఎం ఆఫీస్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్లో సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్రం) సత్యనారాయణ బుధవారం ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏరియా జీఎం దేవేందర్తో పాటు అధికారులను అడిగి పనుల అభివృద్ధిని తెలుసుకున్నారు. పవర్ ప్లాంట్ ఏర్పాటు పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జీఎం (ఈఅండం) సోలార్ ఎనర్జీ జీఎస్ జానకీరామ్, ఎస్వో టూ జీఎం విజ య్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ (ఈఅండ్రం) వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ శ్యామ సుందర్, కేకే గ్రూపు ఏజెంట్ రాంబాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఐఈడీ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగిన ఆక్రమణల తొలగింపు



**ఆదిలాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రధానచౌక్ ల్లో చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రక్రి య రెండో రోజు కొనసాగింది. సినిమారోడ్, అంబేద్కర్ చౌక్, శివాజీచౌక్ ఏరియాల్లో ఫుట్పాత్లు ఆక్రమించి వేసిన షెడ్లు, టేలాలను అధికారులు బుధవారం తొలగింపజేశారు. ఈ ప్రక్రియను డీఎస్పీ జీవన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్.రాజు పర్యవేక్షించారు. అధికారుల సూచన మేరకు పలువురు స్వచ్ఛందంగానే వాటిని తొలగించుకున్నారు. అనంతరం ప్రత్యామ్నాయంగా కేటాయించిన గణేశ్ థియేటర్ స్థలానికి తరలివెళ్లారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సాయంత్రం వరకు అక్కడే ఉండి ప్రక్రియను పూర్తి చేశారు. కార్యక్రమంలో టీపీవో సుమలత, టీపీబీవో సాయికృష్ణ, టీపీఎస్ నవీన్ కుమార్, ట్రాఫిక్ సీఐ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్ ఎదుట చిరు వ్యాపారుల ధర్నా...**

తమ షెడ్లను తొలగించడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని చిరు వ్యాపారులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ప్రత్యామ్నాయంగా కేటాయించిన స్థల ప్రొసీడింగ్లను తాత్కాలికంగా కాకుండా పర్మినెంట్ పదంతో జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యథావిధిగా వ్యాపారాలను ప్రధాన చౌక్‌లోనే కొనసాగించుకునేలా అవకాశం కల్పించాలని కోరారు. ఆర్డీవో వినోద్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంఐఎం, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మద్దతు తెలిపారు.



## గంజాయి విక్రేతల అరెస్టు

**జైనథ్, మే 21 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాం వద్ద బుధవారం గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై గౌతమ్ తెలిపారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఖుర్షీదా నగర్ కాలనీకి చెందిన సాహీల్, ముషీర్ గంజాయి విక్రయిస్తున్నట్లు తమకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి నిందితులను అరెస్ట్ చేసి 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## టపాసులతో ఇబ్బందులకు గురిచేసిన వ్యక్తిపై కేసు

**ఆదిలాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**

అర్ధరాత్రి టపాసులు పేల్చి జనాలను ఇబ్బందికి గురిచేసిన వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు. వడ్డెర కాలనీకి చెందిన చోట ముష్రఫ్ తన జన్మదినం సందర్భంగా ఇంటి ముందు, బిల్డింగ్పై బాణసంచాలు పేల్చాడు. దీంతో చుట్టుపక్కల వారు ఇబ్బందులకు గురయ్యారు. ఓ ఇంటిపై వేసిన ప్లాస్టిక్ కవర్కు నిప్పు అంటుకోవడంతో కొంత భాగం కాలిపోయింది. దీంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

## ఎడ్లను తరలిస్తున్న ఐదుగురిపై కేసు

**ఆదిలాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చాందా (టి) శివారు ప్రాంతం మీదుగా ఎలాంటి డాక్యుమెంట్లు లేకుండా వాహనంలో రెండు ఎడ్లను తరలిస్తున్న రాథోడ్ నితిన్, షేక్ సాకీర్పై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి ష్ణు వర్ధన్ తెలిపారు. అలాగే వాహనాన్ని అడ్డుకుని బెదిరింపులకు గురిచేసిన చాందా (టి) గ్రామానికి చెందిన ముగ్గురు యువకులపై రాథోడ్ నితిన్, షేక్ సాకీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

**ఆదిలాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని పండ్ల వాపారిపై దాడికి పాల్పడిన షన్ను, మరికొంత మందిపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలో తోపుడు బండ్లపై షేక్ షహెబాజ్ పండ్లు విక్రయిస్తున్నాడు. ఎద్దు వచ్చి పండ్లను తింటుండగా అతను ఎద్దును కొట్టడంతో షన్నుకు తగిలింది. దీంతో ఆయన ద్విచక్ర వాహనం దెబ్బతింది. ఇందుకు రూ. 2వేలు ఇవ్వాలని అడిగాడు. తనవద్ద లేవని చెప్పడంతో తన మిత్రులను పిలిచి షహెబాజ్పై దాడికి పాల్పడ్డాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వివరించారు.



# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

## ఎన్నికల హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గుడిహత్నూర్, మే 21 (ప్రభాత సమాచారం)**
బోథ్ నియోజకవర్గంలో కులమత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ తన నియోజకవర్గని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ఈద్గా శిథిలావస్థకు చేరడంతో వాటి స్థానంలో కొత్తగా నిర్మించాలని మైనారిటీ నాయకులు అనిల్ జాదవ్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి రూపాయలు 10 లక్షలు మంజూరు చేశారు. ఈద్గా పనులు పూర్తి కావడంతో ఎమ్మెల్యే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఈద్గాను బుధవారం ప్రారంభించారు. ఈద్గా కోరకు స్థలం దానం చేసిన బాబు ఖాన్‌ను శాలువాతో సన్మానించి స్థలం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా" బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని ఆయన అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఇక నైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తిరుమల గౌడ్, షేక్ జమిర్, జాదవ్ రమేష్, రాథోడ్ ప్రతాప్, గౌస్, భీం రావ్ జాదవ్, ఇమ్రాన్ ఖాన్, తెలంగే మాధవ్, ససానే సిద్ధార్థ ఎంఐఎం మండల అధ్యక్షుడు అర్షద్ ఖురోషి తదితరులు పాల్గొన్నారు.

### టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ

## పరీక్షలకు ఏర్పాట్లు

**ఆసిఫాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**
వచ్చే 3వ నుంచి నిర్వహించనున్న పదో తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో ఎస్ యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 3 వ రీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని. జూన్ 3 నుంచి 13 వరకు. ఉ॥9:30 12:30 గంటల వరకు జూన్ 3వ తేదీన 9:30 నుండి 12.50 పరీక్షలు ఉంటాయని. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటుతో పాటు విద్యార్థులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

## జూన్ 14న జాతీయ లోక్ అదాలత్

**ఆసిఫాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ జిల్లాలో జూన్ 14న జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించనున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం వీ రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్, క్రిమినల్ కేసులు. ఎక్సైజ్. ఫ్యామిలీ మ్యాటర్స్, ఇతర సంబంధిత కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని. ఈ అవకాశాన్ని బాధిత కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**బోథ్, మే 21 (ప్రభాత సమాచారం)**
నేరడిగొండ మండలకేంద్రంలో నీలిమా దాబా వెనకాల బుధవారం పేకాడుతున్న 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇచ్చోడ సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారిరాజు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారంతో నేరడి గొండ మండలం నీలిమ ధాబా వెనకాల పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఇచ్చోడ సిబ, నేరేడుగొండ ఎస్సై దాడి చేయగా సంఘటన స్థలంలో 13 మంది నేరస్తులు పట్టుబడ్డారని ఇచ్చోడ సీఐ బండారి రాజు తెలిపారు. వీరి వద్దనుండి పేకాట ముక్కలు రూ 14, 080, నగదు, ఆరు బైక్లు, 13 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశామన్నారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా గట్టి గస్తీ నిర్వహిస్తూ ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారి వివరాలు సయ్యద్ జహీర్, రవిచందర్ రెడ్డి, లవకుమార్, రాథోడ్ రవీందర్, అల్లూరి శివారెడ్డి, ఉప్పు పోశెట్టి, సోలంకి శ్రీనివాస్, వల్ల అడెల్లు, సోలంకి కరన్ సింగ్, గోతి గులాబ్ సింగ్, మాడ గంగాధర్, అల్లూరి శ్రీనివాస్ రెడ్డి, పవర్ సంతోష్‌లు ఉన్నట్లు తెలిపారు.

# నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు



**ఆసిఫాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**
ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. 2,292 మంది విద్యార్థులు హాజరు కానుండగా, జిల్లాలో ఏడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫస్టియర్లో 1,487 మంది పరీక్షలు రాయనుండగా, ఇందులో జనరల్ విద్యార్థులు 1,348 మంది, ఒకేషనల్ 139 మంది ఉన్నారు. ద్వితీయ సంవత్సరంలో 805 మంది పరీక్షలు రాయనుండగా, ఇందులో జనరల్ విద్యార్థులు 709 మంది, ఒకేషనల్లో 96 మంది ఉన్నారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల కోసం జిల్లాలో ఏడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ స్కూల్, కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వసుంధర జూనియర్ కళాశాలతోపాటు జైనూర్, కెరమెరి, కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ నెల 22న ప్రారంభమయ్యే పరీక్షలు ఈ నెల 28 వరకు కొనసాగనున్నాయి. ఫస్టియర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, సెకండియర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఏడు కేంద్రాల్లో 75 మంది ఇన్విజిలేటర్లు, ఏడుగురు సీఎస్లు, ఏడుగురు డీవోలు, రెండు సిట్టింగ్ స్క్వాడ్స్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ను నియమించారు. అలాగే కలెక్టర్, అదనపు కలెక్టర్ కూడా పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించనున్నారు.

# అవసరం మేరకే మందులు వాడాలి



**గుడిహత్నూర్, మే 21 (ప్రభాత సమాచారం)**
రైతుల అవసరం మేరకే రసాయన మందులు వాడాలని వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త బి. రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని మన్నూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని వ్యవసాయ విద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతులకు అవగాహన కార్య క్రమాన్ని చేపట్టారు. రైతులకు తక్కువ యూరియా వాడడం, అవసరం మేరకు రసాయన మందులు, సాగు నీటి వాడకం పంట మార్పిడి పర్యవరణ పరిరక్షణ పట్ల రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా శాస్త్రవేత్త బి. రాంబాబు మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ ఎరువుల వాడి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. పంటల లో తెలుపు, పసుపు నీలి రంగు జిగురు పట్టాలను ఏర్పా టు చేసి పురుగుల ఉధృతి తగ్గించి పురుగుల మందు వాడకం తగ్గిం చవచ్చు అని తెలిపారు. శాస్త్రవేత్త ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు, రసాయన మందులు కొన్నప్పుడు వాటి రసీదులు భద్రపరుచుకోవాల న్నారు. సోయ, చిక్కుడు పంట గురించి ఆయన రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతులు అడిగిన సమస్యలకు శాస్త్రవేత్తలు సమాధానాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రమేష్ మాజీ ఎంపీపీ జ్ఞానోబా, మాజి పిఎస్సిఎస్ చైర్మన్ ప్రకాష్, జగన్ ఎఈఓ వంశి, రైతులు పాల్గొన్నారు.



### పెండింగ్ సమస్యలకు

## సత్వర పరిష్కారం

**తాండూర్, మే 21 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఏరియాలో నెలకొన్న పెండింగ్ సమస్యలకు సత్వరమే పరిష్కార మార్గం చూపిస్తామని జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో బుధవారం ఏఐటీయూసీ నాయకులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి జీఎం కమిటీ సభ్యులతో కలిసి సమావేశానికి హాజరయ్యారు. పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారంపై చర్చించారు. గోలేటి టౌన్‌షిప్‌కు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని, గోలేటి నుంచి ఎక్స్రోడ్ వరకు లైటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. గోలేటి సీహెచ్పీ, ఏరియా వర్క్షాప్లో మ్యాన్ పవర్ కొరతను పరిష్కరించేందుకు జనరల్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. గోలేటి డిస్పెన్సరీలో కూల్వాటర్ సౌకర్యం కల్పిం చాలని, మాదారం టౌన్షిప్కు రెండో షిఫ్టులో ఎలక్ట్రిషియన్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతామని జీఎం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కై రిగూడ ప్రాజెక్టు అధికారి నరేందర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం ఐఈడీ ఉజ్వల్ కుమార్ బెహారా, డీవైజీఎం సివిల్ మదీనా బాషా, అకౌంట్స్ అధికారి రవికుమార్, సీహెచ్పీ ఎస్ఈ కోటయ్య, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, జీఎం కమిటీ సభ్యులు శేషశయనరావు, రాజేష్, మారిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విధుల నుంచి తొలగించి రోడ్డున పడేశారు

**బెల్లంపల్లి, మే 21 (ప్రభాత సమాచారం)**
కర్జీ ఇసుక రీచ్‌లో ఏడేళ్లుగా సాండ్ రీచ్ అసిస్టెంట్ లుగా పనిచేస్తున్న తమను అకారణంగా విధుల నుంచి తొలగించారని బాధితులు గొర్లపల్లి అశోక్, గణపతి అంజన్నలు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో గోడును వెళ్లబోసుకున్నారు. ఏడేళ్లుగా నిజాయితీగా పని చేసినా నెన్నెల మండలానికి చెందిన నాయకుడు హరీష్ గౌడ్, కన్నెపల్లి మండలానికి చెందిన నర్సింగరావులు జిల్లా కలెక్టర్, మైనింగ్ ఏడీలకు చెప్పి రాజకీయ వత్తిడి తెచ్చి తమను అకారణంగా విధుల నుంచి తొలగించి తమను తమ కుటుంబాలను రోడ్డున పడేశారని ఆరోపించారు. గోడు చెప్పుకుందామని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్తే పీఏలు తమను ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను కలువ నీయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.





# తడిసిన ధాన్యం రైతుల్లో దైన్యం















అకాలవాన అన్నదాతను ఏడిపిస్తోంది.. నిండు వేసవిలో వరుణ దాడి తెలియక రైతాంగం లబోదిబోమంటున్నారు. వాతావరణ మార్పులతో ఉరుకులు..పరుగులు పెడుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బుధవారం ఉదయం, సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉంది. నిర్మల్ జిల్లాలో గోదావరి పరివాహక మండలాల్లో గంటకుపైగా కురిసిన భారీ వర్షం రైతాంగాన్ని తీవ్రంగా నష్టానికి గురిచేసింది. రైతులు తాము ఆరుగాలం పండించిన పంటను జాతీయ రహదారులకు ఇరువైపులా, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టారు. ఉదయం నుంచి భానుడు మండిపడ్డాడు.. వాతావరణం బాగానే ఉందని ఎక్కడ వారు అక్కడ సర్దుకున్నారు. సాయంత్రం అకాల వర్షం రావడంతో ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు పరుగులు తీశారు. ఆరుగాలం కష్టించి పండించిన రైతుకు కునుకు లేకుండా పోయింది. చేతికి వచ్చిన పంట అకాల వర్షంతో చేజారడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.







# సమీకృత వ్యవసాయంతో రైతులకు లాభాలు

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ముథోల్, మే 21 (ప్రభాత సమాచారం)**

రైతుల కోసం ప్రవేశపెట్టిన సమీకృత వ్యవసాయ క్షేత్రాలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మండలంలోని తరోడ గ్రామ శివార్ లో మహిళ రైతు అర్షియా బేగం దంపతులు సాగు చేస్తున్న సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించారు. రైతు దంపతులతో మాట్లాడి సమీకృత వ్యవసాయం గురించి, ప్రయోజనాలు, అనుసరించిన విధానాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతు తన వ్యవసాయ క్షేత్రంలో చేపల పెంపకం,పశువుల పాక,నాడెపు కంపోస్ట్, ఫారం ఫండ్,అజోల ఉత్పత్తి లను ఐకెపి, జాతీయ ఉపాధి హామీ పథకం సహకారంతో నిర్మించుకున్నారు. ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని, రసాయనిక ఎరువులను తగ్గిస్తూ తక్కువ పెట్టుబడులతో ఎక్కువ రాబడి వచ్చేవిధంగా సాగుచేస్తున్న మహిళ రైతు దంపతులను కలెక్టర్ అభినందించారు.ప్రతి రైతు తక్కువ వ్యవసాయ భూమి లో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను పొందే విధంగా ఉపాధి హామీ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఆసక్తి గల రైతులు ఈ రైతు పథకాలతో లబ్ధి పొందాలన్నారు.చేపల పెంపకంతో లాభం తో పాటు భూగర్భ జలాలు పెంపొందించవచ్చు అని అన్నారు. రెండు గుంటల భూమిలో చేపల పెంపకంతో సంవత్సరంకు సుమారు 4లక్షల ఆదాయం సంపాదించవచ్చని అన్నారు. తరోడా రైతు ఉపాధి హామీ పథకంతో పాటు ఐకేపీ నుండి తీసుకున్న రుణం తో అన్ని రకాల పంటలు కూరగాయలు, పశువులు, చేపల పెంపకం అభినందనీయ మన్నారు. మిగతా రైతులకు ప్రోత్సహించేందుకు వారిని ఈ సమీకృత క్షేత్రాన్ని కి తీసుకువచ్చి అవగాహన కల్పిస్తామన్నారు. ఈసందర్భంగా మట్టి నాముున పరీక్ష యంత్రం తో మట్టి పరీక్ష విధానంను కలెక్టర్ పరిశీలించారు. రైతులు తమ పంట భూములలో తప్పనిసరిగా మట్టి పరీక్ష చేయించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డివో విజయ లక్ష్మి, ఆర్డీవో కోమల్ రెడ్డి, తహాశీల్దార్ శ్రీలత, ఎంపిడిఓ శివకుమార్, ఎపిఓ శిరీషారెడ్డి, ఎపియం గురుచరణ్, ఉపాధి సిబ్బంది యోగేష్, బాస్కర్ రెడ్డి, దేవిదాస్, సీసీలు పోశెట్టి, వందేమాతరం, సూర్యకాంత్, విఓఎ ఓమేష్, ఫీల్డ్ అసిస్టెంట్, పాల్గొన్నారు.





# పోలీసుల పని తీరు భేష్



### మూడో స్థానంలో రామగుండం పోలీస్ కమిషనరేట్
### సిటిజన్ ఫిడ్ బ్యాక్ ఆధారంగా ఎంపిక
### డీజీపీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డీసీపీ భాస్కర్

**మంచిర్యాల, మే 21 (ప్రభాత సమాచారం)**

పోలీసుల పనితీరు, బాధితులకు అందిస్తున్న సేవలు తదితర అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ ద్వారా సిటిజన్ ఫీడ్ బ్యాక్ సేకరణకు పోలీస్ శాఖ గత ఏడాది శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా టాప్ 10 యూనిట్లను ఎంపిక చేసింది. ఇందులో రామగుండం పోలీస్ కమిషనరేట్ కు మూడో స్థానం దక్కింది. డీజీపీ జితేందర్ చేతులమీదుగా రామగుండం పోలీస్ కమిషనరేట్ తరపున బుధవారం హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయంలో ఉత్తమ అవార్డును మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అందుకున్నారు. క్యూఆర్ కోడ్లను కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్లు, గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసి వాటిపై అవగాహన కల్పించారు. ప్రజలు అభిప్రాయాలను తెలియజేశారు. అవార్డు రావడంపై పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అధికారులను అభినందించారు.

# సాంకేతిక విప్లవానికి నాంది పలికిననేత రాజీవ్ గాంధీ

### ప్రజా భవన్‌లో మంత్రి సీతక్కతో కలసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, మే 21 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్‌లోని ప్రజా భవనంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు సీతక్క తో కలసి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడారు. భారతదేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో టెక్నాలజీని చేరవేయడంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విశేష సేవలు అందించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ... పేదలు, మహిళలు, యువతను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.





# డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి సస్పెన్షన్

**జన్నారం, మే 21 (ప్రభాత సమాచారం)**



కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం అటవీ డివిజన్ పరిధిలో జన్నారం రేంజ్ డిప్యూటీ అధికారి గా విధులు నిర్వహిస్తున్న తిరుపతిని సస్పెండ్ చేసినట్లు ఎఫ్‌డిపిటి శాంతారావు, మంచిర్యాల డిఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్ బుధవారం తెలిపారు. జన్నారం అటవీ రేంజ్ కొత్తూరు పల్లె సమీపంలోని రిజర్వ్ అటవీ ప్రాంతంలో అక్రమంగా గుడిసెలు వేసుకుని ఉన్న 22 మంది గిరిజనుల గుడిసెలను అటవీ అధికారులు దాడి చేసి తొలగించడం, అటవీ భూముల సంరక్షణలో నిర్లక్ష్యంవాహించినందుకు గాను ఆయనను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. అటవీ అధికారులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి

### పాఠశాల, అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, మే 21 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, అంగన్వాడీల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మావల మండలంలోని బట్టి సావర్గాం, దుబ్బగూడాలో ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ భవన నిర్మాణం కోసం బుధవారం వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో అద్దె భవనంలో పాఠశాల, అంగన్వాడీ కేంద్రం కొనసాగేదని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. ఈ కాలనీలోని పాఠశాల నిర్వహణపై గతంలో రాష్ట్ర స్థాయిలో చర్చకు దారి తీసిందని గుర్తు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ సమస్యను పరిష్కరించాలని లక్ష్యం తో భూమి పూజ చేయడం జరిగిందన్నారు. సర్వ శిక్ష అభియాన్ ద్వారా మంజూరైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# భైంసా ఏరియా ఆస్పత్రికి కార్పొరేట్ కళ

**ముథోల్, మే 21 (ప్రభాత సమాచారం)**

భైంసా ప్రభుత్వ ఏరియాస్పత్రికి కా ర్పొరేట్ కళ సంతరించుకోనుంది. ఈ మేరకు తెలంగాణ వైద్యవిధాన పరిషత్ బ్రాండింగ్ పథకానికి ఈ ఆస్పత్రిని ఎంపిక చేసింది. తెలంగాణ స్టేట్ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కార్పొరేట్ స్థాయిలో ఆస్పత్రిలో మౌలిక వసతులు, సుందరీకరణ, ఆధునికీకరణ పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు బుధవారం డీసీహెచ్ఎస్ డాక్టర్ సురేశ్, టీఎస్ఎంఐడీసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్, ఆర్ఎంవో కై లాస్పతితో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భైంసా ఏరియాస్పత్రిలో అవసరమైన మౌలిక వసతులు, సుందరీకరణ, పార్కింగ్, ఓపీ, ఐపీ బ్యూటిఫికేషన్, ఫైర్‌పేఫ్టీ, గార్డెనింగ్ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఇంజినీరింగ్ విభాగం అధికారులు రూపొందించిన నివేదికను టీవీవీపీ కమిషనర్‌కు అందిస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు చేపడతామన్నారు.

